తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
8 జనవరి 2025
సంపుటి : 203
సంచిక : 203
పేజీలు : 12
వెల రూ.5.00


Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## నేడు విశాఖకు ప్రధాని మోడీ

ఏర్పాట్లను పరిశీలించిన పురంధేశ్వరి
విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ వస్తుందని ఆశాభావం

విశాఖపట్టణం,
విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ కోసం మంచి ప్యాకేజీ కేంద్రం ప్రకటిస్తుందని బీజేపీ ఎంపి, పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఉక్కు ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులో ఇబ్బందులు ఉన్నాయన్న విషయం కేంద్రమంత్రి దృష్టికి తీసుకుని వెళతామని -మిగతా 2 లో




# ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

- 10న నోటిఫికేషన్ విడుదల
- 17 వరకు నామినేషన్ల స్వీకరణ
- 20 వరకు నామినేషన్ల ఉపసంహకరణ
- మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్

న్యూఢిల్లీ, తరంగాలు
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 23తో ప్రస్తుత అసెంబ్లీ గడవు ముగుస్తుండటంతో ఆలోపే నూతన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఢిల్లీ అంతటా ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం -మిగతా 2 లో



## బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్‌కు హైకోర్టు షాక్

- ఏసీబీ కేసులో క్వాష్ పీటిషన్ కొట్టివేత
- విచారణకు ఏసీబికి అనుమతించిన హైకోర్టు

హైదరాబాద్ తరంగాలు
భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. గత నెల 31న ఇరువైపుల వాదనలు -మిగతా 2 లో



## కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు

- బ్లాక్ మెయి రాజకీయాలకు భయపడేది లేదు
- ప్రభుత్వం తప్పలను ఎత్తి చూపుతూనే ఉంటాం
- హైదరాబాద్ బ్రాండ్ కోసం కేటీఆర్ కష్టపడ్డారు
- ఈ- ఫార్ములాలో విచారణ చేయమని మాత్రమే హైకోర్టు ఆదేశం
- మీడియా సమావేశంలో హరీష్ రావు వివరణ

హైదరాబాద్,తరంగాలు
కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఇలాంటి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తాము భయపడేది లేదన్నారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలతోని, అక్రమ కేసులతో, అరెస్టులతో తన ప్రభుత్వం తన తప్పిదాలను కప్పిపుచ్చుకోని.. తమను మానసికంగా బలహీన పరుస్తున్నానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు. కానీ కాని తాము మరింత బలంగా పోరాడుతాము తప్ప, -మిగతా 2 లో

# దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బీఆర్ఎస్



- కేటీఆర్‌లో కొత్త సంవత్సరం స్పిరిట్ పెరిగింది
- సిరిసిల్లలో 2వేల ఎకరాల భూమి హాంఫట్
- భూముల అన్యాక్రాంతంపై ఫోరెన్సిక్ ఆడిట్
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్య వ్యాఖ్యలు

హైదరాబాద్,తరంగాలు
దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో అత్యంత రిచేస్ట్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీకి అంత నగదు ఎలా వచ్చిందంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మారలేదని.. -మిగతా 2 లో



## సుప్రీంకోర్టును ఆశ్రయించిన రేవంత్ సర్కార్

హైదరాబాద్,
ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో రేవంత్ రెడ్డి సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. మంగళవారం కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనలు కూడా వినాలని పిటిషన్‌లో కోరింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును -మిగతా 2 లో

## కాంగ్రెస్ అంటేనే కన్నింగ్



హామీల అమలుకు వంద కొర్రీలు : మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్,
కాంగ్రెస్ అంటేనే కన్నింగ్ అని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణలో అర్ధ గ్యారెంటీ అమలు, మిగతా గ్యారెంటీలకు అరవై షరతులు అని ఎద్దేవా చేశారు. అబద్ధాల కాంగ్రెస్‌లో అన్ని అరకొర గ్యారంటీలు, అర్ధ సత్యాలే అని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అమలవుతున్నది ఒకే ఒక్క గ్యారంటీ.. అది మోసం అంటూ ఫైరయ్యారు. తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహానికి సంబంధించిన నిరసన సెగ ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయానికి తాకిందని చెప్పారు. రైతు డిక్లరేషన్‌ను ఎలా అమలుచేస్తున్నారో -మిగతా 2 లో

## కిమ్స్‌లో శ్రీతేజకు పుష్ప పరామర్శ

నిర్మాత దిల్‌రాజ్‌తో కలసి ఆస్పత్రికి రాక

హైదరాబాద్,తరంగాలు
సినీ నటుడు అల్లు అర్జున్ సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించారు. తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజుతో కలిసి లోపలికి వెళ్లారు. సుమారు 20 నిమిషాల పాటు ఆస్పత్రిలో ఉన్న అల్లు అర్జున్.. వైద్యులతో మాట్లాడి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు.
-మిగతా 2 లో



తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్‌కు హైకోర్టు షాక్

(మొదటి తరువాయి)

ముగించిన హైకోర్టు.. మంగళవారం తీర్పు వెలువరించింది. కేటీఆర్‌ను అరెస్ట్ చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఉపసంహరించింది. ఏసీబీ అరెస్ట్ చేయకుండా 10 రోజుల పాటు మధ్యంతర ఉత్తర్వులు పొడిగించాలన్న కేటీఆర్ విజ్ఞప్తిని తిరస్కరించింది. ఉన్నత న్యాయస్థానం తీర్పుపై కేటీఆర్ తన న్యాయవాదులతో చర్చిస్తున్నారు. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నట్లు సమాచారం. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనను కూడా వినాలని ముందస్తుగానే పిటిషన్ వేసింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ -కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం ప్రశ్నించారు. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ దవే వాదనలు వినిపించారు. ఏసీబీ అధికారులు నమోదు చేసిన సెక్షన్లు కేటీఆర్‌కు వర్తించవని కోర్టుకు తెలిపారు. నగదు బదిలీలో కేటీఆర్ ఎక్కడా లబ్దిపొందలేదని, అవినీతి జరిగినట్లు కూడా ఎఫ్ఐఆర్‌లో ఎక్కడా పేర్కొనలేదని తెలిపారు. ఫార్ములా-ఈ కార్ల రేసు నిర్వహణపై జరిగిన ఒప్పందంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి, ఫార్ములా -ఈ ఆపరేషన్స్ సంస్థ సంతకాలు చేశాయని ఆయన వాదించారు. పురపాలక శాఖకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన కేటీఆర్‌ను ఎఫ్ఐఆర్‌లో నిందితుడిగా చేర్చడం తగదన్నారు. ఈ మేరకు పలు హైకోర్టు తీర్పులను సిద్దార్థ్ దవే ప్రస్తావిస్తూ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరారు. ఈ కేసులో ఏసిబి వాదనలు పరిగణలోకి తీసుకున్న హైకోర్టు కొద్దిసేపటిక్రితమే కెటిఆర్ క్వాష్ పిటిషన్ ను కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది. కాగా, సోమవారం ఏసిబి విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. కెటిఆర్ డుమ్మా కొట్టిన సంగతి తెలిసిందే. తన లాయర్ ను ఏసిబి కార్యాలయంలోకి అనుమతించక

పోవడంతో ఆయన విచారణకు హాజరవ్వకుండానే తిరిగి వెళ్లిపోయారు. దీంతో విచారణకు హాజరవ్వాలని మరోసారి ఎసిబి అధికారులు కెటిఆర్ కు నోటీసులు ఇచ్చింది.మరోవైపు, ఇదే కేసులో ఇవాళ ఈడీ విచారణ పిలవగా.. తనకు సమయం కావాలని కెటిఆర్ కోరారు. దీంతో ఆయనకు కొంత సమయం ఇస్తున్నట్లు తెలిపింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు

(మొదటి తరువాయి)

మీ అక్రమాలపై, ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నించడం మాత్రం ఆపేది లేదని చెప్పారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్ద పార్టీ నేతలతో కలిసి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదుచేసిందని రాష్ట్ర ప్రజలకు తెలుసున్నారు. రైతుబంధు విషయంలో వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టి, యాసంగి పంటకు కూడా రూ.15 వేలు కాకుండా రూ.6 వేలు మాత్రమే ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని చెప్పారు. ఏడాది పాలన తర్వాత అన్ని సర్వే రిపోర్టుల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని, రేవంత్ ఫెయిల్యూర్ సీఎం అని తేలింది. దీంతో కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి, ప్రజల దృష్టిని మరల్చాలని రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. రేవంత్ రెడ్డి అరెస్టయి జైల్లో పడడానికి ఈ కేసుకి పొంతనలేదు. రేవంత్ రెడ్డి డబ్బుల కట్టలతో కెమెరాల ముందు దొరికి జైలుకు పోయాడు. కేటీఆర్ మాత్రం తెలంగాణ కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఈమేజి కోసం ఫార్ములా ఈ రేస్ తీసుకువచ్చాడు. రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం కేటీఆర్ అక్రమ కేసుకి పోల్చడం అంటే మోకాలికి.. బోడి గుండుకి ముడి వేయడమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడంపై వెనక్కి వెళ్లం. ఎన్ని కేసులు పెట్టినా నువ్వు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేదాకా నీ వెంట పడతాం. అక్రమ కేసులతోనూ, అరెస్టులతోనూ మమ్మల్ని బలహీనపరచాలన్న రేవంత్ రెడ్డి కుట్ర చెల్లదు. ఎన్ని రకాల కేసులు పెట్టినా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం అని హెచ్చరించారు. హైకోర్టులో ఇచ్చిన తీర్పు కేసులో అవినీతి జరిగిందని నిర్ధారించలేదు. కేసులో అవినీతి ఉందని శిక్ష వేసిన తీర్పు కాదు. ప్రభుత్వం అవినీతి జరిగింది అని చెప్పినప్పుడు.. విచారణ చేసుకోమని కోర్టు చెప్పింది. గతంలో కూడా కేటీఆర్ విచారణకు సిద్ధమని చెప్పారు. ఈ అంశంలో సుప్రీంకోర్టుకు వెళ్లాలా అనే అంశంపై మా లీగల్ సెల్ నిర్ణయిస్తుంది. హైకోర్టు తీర్పు కాపీని పూర్తిగా చదివిన తర్వాత లీగల్ సెల్ సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడతాం. నిన్న ఏసీబీ దగ్గరికి కూడా విచారణ ఎదుర్కోవడానికి కేటీఆర్ వెళ్లారు. 9వ తేదీన కూడా ఇచ్చిన నోటీసు మేరకు విచారణకు వెళ్తారు. నిన్న కూడా 45 నిమిషాలు ఆపినా కేటీఆర్ ఓపిగ్గా వేచి చూశారు. కచ్చితంగా విచారణను ఎదుర్కొంటాం అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచడం కోసమే కేటీఆర్ ఫార్ములా-ఈ ని హైదరాబాద్‌కి తెచ్చారు. ఇదే రేసును తమ రాష్ట్రాలకు నగరాలకు తీసుకురావడానికి అనేక రాష్ట్రాలు పోటీపడ్డాయి ఒక్క రూపాయి కూడా చేతులు మారినప్పుడు అవినీతి ఎట్లా జరుగుతుంది. రేవంత్ రెడ్డి తప్పిదాలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై ఈ కేసు పెట్టారు. అటెన్షన్ డైవర్షన్ కోసమే రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. రైతుబంధు ఎగగొట్టడం వల్ల ప్రభుత్వం ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటున్నది. అన్ని సర్వే రిపోర్టులు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తున్నాయి. అందుకే మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అటెన్షన్ డైవర్షన్ కోసం రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. భవిష్యత్తులోనూ తమలాంటి నాయకులపై కేసులు పెడతారని మాకు తెలుసు. ఎన్నో పోరాటాలతోనే త్యాగాలతోని తెలంగాణ తెచ్చుకున్నాం. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్‌కు ముఖ్యం. రేవంత్ రెడ్‌ని కూడా ఫార్ములా-ఈ కంపెనీ ప్రతినిధి కలిసినా ఇప్పటిదాకా బయట పెట్టలేదు. రైతు భరోసాను తగ్గించి ప్రజలకు ఇస్తున్నందుకు.. వారి నుంచి వచ్చే వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికే ప్రభుత్వం ఈ కేసు పెట్టింది. ఇది కేవలం కక్ష సాధింపు చర్య మాత్రమే. ఎన్ని రకాల కేసులు పెట్టినా, ఎన్ని కక్ష సాధింపు చర్యలకు పాల్పడినా తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా మేమెప్పుడూ తెలంగాణ ప్రజల పక్షమే. కేటీఆర్‌పై పెట్టిన కేసులు కానీ, పార్టీ నేతలపై పెడుతున్న కేసులను కానీ పార్టీ ఎదుర్కొంటుంది. కేటీఆర్ కడిగిన ముత్యంల బయటకి వస్తారు. ఎలాంటి తప్పు చేయలేదన్న ధైర్యం ఉంది కాబట్టి విచారణకి వెళ్తాం. మాకు అధికారులపై, కోర్టులపై విశ్వాసం ఉంది. కానీ రేవంత్ రెడ్డి పైన లేదు.

కోర్టులో వచ్చిన తీర్పు పైన కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ విచారణ మాత్రమే చేయమని హైకోర్టు చెప్పింది. విచారణ ప్రారంభం కాకముందే తప్పు జరిగిందని కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. కొంతమంది హైకోర్టు తీర్పును తప్పుడుగా వక్రీకరిస్తున్నరు. కేటీఆర్‌పై పెట్టిన కేసు తుఫేల్ కేసు. కోర్టుల్లో నిలబడదు. కేటీఆర్‌ను అరెస్టు చేస్తే చేస్కోనివ్వండి. కోర్టులోనే తేల్చుకుంటాం. అక్రమ అరెస్టులకు మేము భయపడే వాళ్లం కాదు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల పైన చిచ్చరపిడుగుల్లా పోరాడిన చరిత్ర మాది.

# దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బీఆర్ఎస్

(మొదటి తరువాయి)

కానీ ఆయన రైటర్ మారినట్లుగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కారు రేసు కేసులో హైకోర్టు తీర్పు అనంతరం కేటీఆర్ ట్వీట్ చేసిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఆ క్రమంలో కేటీఆర్‌పై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. సియోల్ బాంబులు పేలడం మొదలవుతున్నాయన్నారు. చేసిన తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారు.. ఎప్పటికీ తప్పించుకో లేరని స్పష్టం చేశారు. అయితే న్యాయస్థానాలు, వ్యవస్థల ముందు బల ప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పులు.. ఒప్పులు తేల్చేది కోర్టులని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదని స్పష్టం చేశారు. తాము ఎవరినీ టార్గెట్ చేయలేదన్నారు. కేటీఆర్ తప్పు చేయక పోతే కోర్టుకు ఎందుకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగిందని చమత్కరించారు. కాంగ్రెస్ పార్టీకి బాండ్స్ ఎందుకు ఇచ్చారో.. అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చెప్పాలని డిమాండ్ చేశారు. బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయటకు రావాల్సినవి చాలా ఉన్నాయన్నారు. ఇక విదేశీ కంపెనీకి వెళ్లిన నగదు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయో తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ ఏ కేసులో ఉన్నా.. మాజీ మంత్రి హరీష్ రావు అక్కడ ఉంటారంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ కుటుంబాన్ని కావాలని టార్గెట్ చేసే ఆలోచన లేదన్నారు. అయితే ఏది బయట పడినా.. అందులో ఆ కుటుంబం పాత్ర మాత్రం ఉంటుందన్నారు. ఇక ఇప్పటి వరకు వేసిన కేసులు, విచారణ కమిషన్లు అన్ని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు అడిగితేనే వేశామని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం, విద్యుత్, ఈ ఫార్ములా అంశాలపై సైతం విచారణ జరపాలని వారు కోరారని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. కక్షపూరితంగా, ఉద్దేశపూర్వకంగా చేసిందేమీ లేదన్నారు. వ్యవస్థలో వాళ్లు తప్పులు చేశారని.. కాబట్టే అన్ని బయటపడుతోన్నాయని చెప్పారు. జైలుకు వెళ్తేనే సీఎం అవుతానని కేటీఆర్ అనుకుంటే.. కల్వకుంట్ల కవిత ముందు ఉన్నారని గుర్తు చేశారు. ఇవేది లాభ నష్టాల కోసం జరుగుతున్నవి కావన్నారు. ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ నిజాలు చేప్తే.. అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు. జాతీయ పార్టీలకు లేని నిధులు ప్రాంతీయ పార్టీలకు ఎలా వచ్చాయంటూ ఆయన అనుమానం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా.. దేశం గురించి తప్ప తెలంగాణ గురించి మాట్లాడలేదన్నారు. సంక్రాంతి పండుగ అనంతరం రికార్డులను ఫోరెన్సిక్ ఆడిట్ కోసం ప్రైవేట్ సంస్థలకు ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. భూదాన్, దేవాదాయ, అసైన్డ్ భూముల్లో జరిగిన కుంభకోణాలన్నీ ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా బహిర్గమవుతాయని పేర్కొన్నారు. సిరిసిల్లలో 2 వేల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని తెలిపారు. రంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాల్లో జరిగిన భూ బాగోతం ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత వెలుగులోకి వస్తుందన్నారు. ఇక భుబారతి బిల్లు గవర్నర్ వద్ద ఉందని వివరించారు. గవర్నర్ నుంచి అనుమతి రాగానే గెజిట్ విడుదల అవుతుందని తెలిపారు. అయితే రూల్స్ ఫ్రేమ్ చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. విద్యుత్ కమిషన్ రిపోర్ట్ వచ్చింది.. ప్రభుత్వం లీగల్ ఒపినియన్ తీసుకుంటున్నదన్నారు.

# నేడు విశాఖకు ప్రధాని మోడీ

(మొదటి తరువాయి)

తెలిపింది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నట్లు పేర్కొంది. జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 17 వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. జనవరి 20 వరకు నామినేషన్‌ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. షెడ్యూల్ విడుదల సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. ఈవీఎంలపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంపై క్లారిటీ ఇచ్చారు. ఓటర్ లిస్ట్ ట్యాంపరింగ్ జరిగిందన్న ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపింది. ఈవీఎంలను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని స్పష్టం చేసింది. గత ఏడాది ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేసింది. దేశంలో ఓటర్ల సంఖ్య 99 కోట్లు దాటిందని, మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటిందని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. ఈ ఏడాది తొలి ఎన్నికలు ఢిల్లీలో జరగబోతున్నాయని అన్నారు. ఢిల్లీలో అన్ని ప్రాంతాల ఓటర్లు ఉంటారని పేర్కొన్నారు. ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలు సీఈసీ రాజీవ్‌కుమార్ ఖండించారు. ఈవీఎంలతోనే ఫలితాలు పారదర్శకంగా ఉంటాయని, ఈవీఎంల రిగ్గింగ్ జరిగినట్లు ఇంతవరకు ఎక్కడా నిరూపణ కాలేదని ఆయన తెలిపారు. ఈవీఎంల రిగ్గింగ్ సాధ్యం కాదని చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఇదే తనకు చివరి ప్రెస్ మీట్ అని సీఈసీ చెప్పారు. ఓటింగ్ శాతంపై కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తుండటంపై కూడా సీఈసీ స్పందించారు. పోలింగ్ రోజు సాయంత్రం 6 గంటలకు కచ్చితమైన పోలింగ్ శాతం వెల్లడించడం సాధ్యం కాదని అన్నారు.

# ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

(మొదటి తరువాయి)

అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల జరిగే అభివృద్ధి నమూనాకు ఆంధ్రప్రదేశ్ ఉదాహరణ అని పురందేశ్వరి తెలిపారు. విశాఖలో ప్రధాని సభా వేదిక ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ఎ÷-లాంట్‌కు త్వరలో కేంద్ర ఉక్కు మంత్రి కుమార స్వామి రివైవల్ ప్యాకేజీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది.. రూ.17 వేల కోట్లు రివైవల్ ప్యాకేజీ వచ్చే అవకాశం ఉందని అన్నారు. అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరంకు రూ.12500, టాక్స్ డివల్యూషన్ కింద 7200, పంచాయతీ రాజ్ శాఖకు 4800 ఓఔఖీఇఉ÷ూ పెద్ద ఎత్తున నిధులు ఇచ్చి కేంద్రం సహకరించిందని పురందేశ్వరి తెలిపారు. రూ.6000 కోట్లతో జల్ జీవన్ మిషన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. మరోవైపు.. మోడీ సభలకు జన సమీకరణ అవసరం లేదని చెప్పారు. మరోవైపు.. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ దాడిపై పురందేశ్వరి స్పందించారు. కాంగ్రెస్ అప్రజాస్వామికంగా వ్యవరించిందని దుయ్యబట్టారు. బీజేపీ నేతలపై దాడి చేయడం ఖండిస్తున్నామన్నారు. చట్టపరంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నామని పురందేశ్వరి తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం విశాఖకు వస్తున్నారు. పర్యటనలో భాగంగా.. ఎన్టీపీసీ ప్రాజెక్ట్, వైజాగ్ రైల్వే జోన్, జోనల్ హెడ్ క్వార్టర్ శంకుస్థాపన వంటి కార్యక్రమాలకు ప్రధాని శంఖుస్థాపన చేస్తారు. అంతేకాకుండా.. కొన్ని పూర్తి అయిన ప్రాజెక్ట్‌లను కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ప్రధాని పర్యటనకు ఏపీ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు ప్రత్యేకంగా ప్రధాని టూర్ పై దృష్టి పెట్టారు. మంత్రి నారా లోకేష్ స్వయంగా వైజాగ్ వెళ్లి మరీ సమీక్ష నిర్వహించారు. మరోవైపు.. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ వైజాగ్‌లో రోడ్ షో నిర్వహించనున్నారు.

# కిమ్స్‌లో శ్రీతేజకు పుష్ప పరామర్శ

(మొదటి తరువాయి)

బాలుడి తండ్రి భాస్కర్‌తోనూ మాట్లాడారు. మరోవైపు ఆస్పత్రి వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. కేసు నమోదైన నేపథ్యంలో పరామర్శకు వెళ్లొద్దని లీగల్ టీమ్ చెప్పడంతో శ్రీతేజ్ వద్దకు రాలేదని ఇటీవల అల్లు అర్జున్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో తెలిపారు. తాజాగా పోలీసులకు సమాచారం ఇచ్చిన తర్వాత కిమ్స్ ఆస్పత్రికి వెళ్లి శ్రీతేజ్‌ను పరామర్శించారు. గత నెల 4న 'పుష్ప2' బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవతి చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం ఆ బాలుడిని కిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే రేవతి కుటుంబానికి అల్లు అర్జున్‌తో పాటు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్, దర్శకుడు సుకుమార్ ఆర్థికసాయం ప్రకటించారు. అల్లు అర్జున్ రూ.కోటి, పుష్ప2 నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50లక్షల చెక్కులను ఇటీవల దిల్ రాజు ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు.

# సుప్రీంకోర్టును ఆశ్రయించిన రేవంత్ సర్కార్

(మొదటి తరువాయి)

కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యతంర ఉత్తర్వులను ఉపసంహరించుకున్నది. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. దీంతో అప్రమత్తమైన రేవంత్ సర్కార్.. కేటీఆర్ కంటే ముందుగానే సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# కాంగ్రెస్ అంటేనే కన్నింగ్

(మొదటి తరువాయి)

వివరించేందుకు తెలంగాణకు ఎందుకు రావడం లేదని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. రైతు భరోసాపై తెలంగాణ రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొంటూ ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం గేటుకు గుర్తుతెలియని వ్యక్తులు పోస్టర్లు అంటించారు. వరంగల్‌లో రైతు డిక్లరేషన్ సందర్భంగా రైతు భరోసాగా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారని, ఇప్పుడు దానిపై కాంగ్రెస్ యూ టర్న్ తీసుకున్నదని పేర్కొన్నారు. 2024లో రైతులకు పెట్టుబడి సాయంగా విడుదల చేసింది గుండు సున్నానే అంటూ రాశారు. ఎకరాకు రూ.12 వేలు ఇస్తామంటూ రూ.15 వేలపై సీఎం రేవంత్ రెడ్డి యూ టర్న్ తీసుకున్నారని పోస్టర్లలో తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అంటేనే కన్నింగ్ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# బునాదిగాని కాలువ పనులను సత్వరమే పూర్తి చేసి గోదావరి జలాలను రప్పించాలి

-తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి

-గత 20 ఏళ్లుగా నత్తనడకన నడుస్తున్న బునాదిగాని కాలువ పనులను సత్వరమే పూర్తి చేసి గోదావరి నదీజలాలను అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



**యాదాద్రి భువనగిరి జనవరి 7తరంగాలు**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో మంగళవారం రోజున రైతు సంఘం సభ్యత్వం చేర్పించే కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతుల సమస్యలను తెలుసుకొని చంద్రారెడ్డి మాట్లాడుతూ బీబీనగర్ మండలం మక్త అనంతారం నుండి అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు 91 కిలోమీటర్ల పొడవున సాగే ఈ బునాదిగాని కాలువ పనులు గత 20 ఏళ్లుగా పాలకుల నిర్లక్ష్యంతో నత్తనడకన నడుస్తున్నది అని అన్నారు. ఇప్పటికే తవ్విన కాలువ సామర్థ్యాన్ని పెంచాలని ఎప్పుడో నిర్ణయం తీసుకున్నప్పటికీ అందుకు కావలసిన నిధులు మంజూరు చేయకపోవడం వల్ల పనులు పూర్తి కాలేదన్నారు. కాంగ్రెస్ రెండు టర్ములు, టిఆర్ఎస్ రెండు టర్ములు, ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినప్పటికీ కాలువ పనులను పూర్తి చేయడంలో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. ఇట్టి కాలువకు నిధులు మంజూరైనవని ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలకు పాలాభిషేకాలు చేసినారే తప్ప కాలువలో తట్టెడు మట్టి తీయలేదన్నారు. ఇట్టి కాలువ వల్ల బీబీనగర్, భువనగిరి, వలిగొండ, మోటకొండూర్, ఆత్మకూరు(ఎం), మోత్కూర్, అడ్డగూడూర్ మండలాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. బస్వాపురం రిజర్వాయర్ లోకి వచ్చే గోదావరి నదీజలాలను తుర్కపల్లి మండలం సంగ్యా తండ నుండి డైవర్షన్ కాలువ ద్వారా వడపర్తి కత్వలోకి మళ్లించి షామీర్పేట్ వాగు నుండి అనాజిపురం చెరువులోకి రప్పించడం ద్వారా ఈ ప్రాంత రైతాంగం గోదావరి జలాలతో సాగు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి నియోజకవర్గాలకు సంబంధించిన ముగ్గురు ఎమ్మెల్యేలు మరియు భువనగిరి ఎంపీ అందరూ అధికార పార్టీకి సంబంధించిన వారే అయినప్పటికీ ఎందుకు పనులు పూర్తి చేయట్లేదో సమాధానం చెప్పాలన్నారు. ఈ కాలువ పూర్తి కావడం వల్ల వేలాది ఎకరాల భూమి సాగులోకి వచ్చేందుకు అవకాశం ఉందన్నారు. తక్షణమే కాలువ పనులు పూర్తి చేయాలని, లేదంటే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల జిల్లా నాయకులు వేముల బిక్షం, రైతు సంఘం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వంటిపెంటి గోపాల్ రెడ్డి, మండల నాయకులు నాయిని రాంరెడ్డి, తుమ్మల సత్యనారాయణరెడ్డి, నాయిని కృష్ణారెడ్డి, కొమ్ము ఎల్లయ్య, రేసు యాదిరెడ్డి, లోడి గోపాల్,కౌకుంట్ల మధుసూదన్ రెడ్డి, జమ్ముల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి



**మఠంపల్లి,జనవరి7,తరంగాలు**

ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరగనున్న సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్రం 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లకమిటి సభ్యులు భూక్యా పాండు నాయక్,మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్ మాట్లాడుతూ ఉద్యమాల దిక్సూచి పోరాటాల సారథి కష్టజీవుల గొంతుక సిపిఎం పార్టీ ఒకటే అని ఆయన మాట్లాడారు రాష్ట్రంలో ఎక్కడైనా ప్రజలు సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న ఇక్కడ ఆ ప్రజల పక్షాన నికరంగా నిలబడి పోరు కెరటం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మాత్రమే అని ఆయన అన్నారు. అంతేకాదు కష్టజీవుల పార్టీ సిపిఎం తెలంగాణ నాలుగో రాష్ట్ర మహాసభలు 2025 జనవరి 25-28 తేదీలలో సంగారెడ్డి పట్టణంలో జరగనున్నాయి. కాబట్టి తెలంగాణ ఏర్పాటు శతాబ్ద కాలం గడిచిన ప్రజల సమస్యలు మాత్రం తీయడం లేదు అని ఆయన అన్నారు. అంతేకాదు కొలువులు రాక నిరుద్యోగ యువత ఎదురుచూపులు చూస్తోంది. కూలీలు అసంఘటితారంగా కార్మికుల బతుకులు దేనియంగా ఉన్నాయని అంతేకాదు కౌలు రైతులను గుర్తించడానికి ప్రభుత్వం సిద్ధపడలేదు వృత్తిదారుల సమస్యలు ఊబిలో కూరుకుపోయినారని ఆయన అన్నారు. ఒక్కరేమి రాష్ట్రంలోని అన్ని రంగాల ప్రజలు సంక్షోభంలో ఉన్నారని నిరంకుశ పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరస్కరించి ఆరు గ్యారెంటీలో అనేక వాగ్దానాలు నమ్మి ప్రజల్లో కాంగ్రెస్ను గెలిపిస్తే ప్రభుత్వం మారింది తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూ పోరాటం నడిపింది ప్రభుత్వ భూములను పేదలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని తీసింది నిరాసితులకు అండగా నిలిచింది కేవలము సిపిఎం పార్టీని అని ఇది గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. కార్పొరేట్లకు దేశ సంపదను దోచుపెడుతుందని .అంబానీ ఆదానీల సర్కారుగా మోడీ సర్కార్ మారిందని ఆయన అన్నారు. కేంద్రంలో ఇప్పటివరకు పెట్రోల్ డీజిల్ గ్యాస్ పేద ప్రజలు బ్రతకలేని దుర్భారతిలోని కి ప్రజలను విమర్శించారు. అంతేకాదు వికాసిత భారత్ అంటూ అందమైన పదాలు చెబుతూ ప్రజలను సమస్యల ఊబిలో ముంచేస్తుందని ఆయన న్నారు. ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా, పొడి శెట్టి రాము, ఎం రాజు, పగడాల జయరాజు, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు(ఎం) మండలంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పర్యటన కార్యక్రమాలు

**ఆలేరు ఆర్సీ, జనవరి 07(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో గురువారం రోజున ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పర్యటన కార్యక్రమాలు (1)ఉదయం 10 గంటలకు ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం నుండి వేళ్ళు రాయిగిరి- మోత్కూర్ మెయిన్ రోడ్డు నుండి జడ్పీ హైస్కూల్ వరకూ డబుల్ రోడ్డు శంకుస్థాపన(1.75 కోట్ల నిధులతో)(2)ఉదయం 11 గంటలకు ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని వీర్ల చెరువు దగ్గర జలహారం.(3)ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ప్రైమరీ స్కూల్ దగ్గర అంగన్వడికి 12గంటలకు శంకుస్థాపన(12 లక్షల నిధులతో(4)మధ్యాహ్నం 1 గంటకు ఆత్మకూరు(ఎం)- కొరటికల్ మధ్యల భిక్కేరు వాగుపై నిర్మించిన చెక్ డ్యాం వద్ద ప్రత్యేక పూజలు,మరియు శిలాఫలకం ఆవిష్కరణ(4.61 కోట్ల నిధులు)(5)మధ్యాహ్నం 2 గంటలకు భోజనం.(6)మధ్యాహ్నం 3 గంటలకు మొరిపిరాలలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన(5 లక్షల నిధులతో)(7)సాయంత్రం 4 గంటలకు మొరిపిరాల నుండి కాల్వపల్లి వరకూ బిటీ రోడ్డు శంకుస్థాపన(4.50 కోట్ల నిధులతో)(8)సాయంత్రం 4:30 గంటలకు సింగారంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన(5 లక్షల నిధులతో)ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్,మహిళ కాంగ్రెస్,ఎన్ఎస్యూఐ అనుబంధ సంఘాల నాయకులు,పాత్రికేయ మిత్రులు సకాలంలో హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దసాని సిద్దయ్య గౌడ్ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎన్నో ఏండ్ల కలను నేరవేర్చుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకీ హృదయ పూర్వక ధన్యవాదాలు



**ఆలేరు ఆర్సీ, జనవరి 07(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకూ వెళ్ళే రోడ్డు వాహనాల రద్దీ పెరిగి గత పది సంవత్సరాలుగా వాహన దారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శాసన సభ్యులుగా గెలుపొందిన సమయంలో ఐలయ్యకీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మరియు అప్పటి సర్పంచ్ గా ఉన్న జన్నాయికోడే నగేష్ లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందిస్తూ 1.75 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఇట్టి పనులను ఈ నెల 9వ తేది గురువారం రోజున ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ప్రారంభించడం జరుగుతుంది అని గ్రామ ప్రజల చిరకాల కల డబుల్ రోడ్డు మరియు సెంటర్ లైటింగ్ కలను నెరవేర్చుతున్న పంచాయితీ రాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్కకీ, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యకీ నాతరుపున గ్రామ ప్రజల తరుపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఎన్నిక



**మఠంపల్లి, జనవరి7,తరంగాలు**

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం అల్లీపురం గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ నూతనగ్రామ కమిటీ ఎన్నిక గ్రామ మాజీ ఉపసర్పంచ్ రాజీవ్, గౌరవ దారులు లక్ష్మయ్య, విజయ్, నరేందర్,సంజీవ్ రావ్, పెద్ద మాధవరావ్, ఇంజమూరి వెంకటేష్ అధ్యక్షన సోమవారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా నూకపంగు సుధాకర్, ఉపాధ్యక్షులు గా చిన్నపంగు మనోజ్,ప్రధాన కార్యదర్శి గా పొట్టేపంగు అశోక్,సహాయ కార్యదర్శి గా మేధర వీరబాబు, యన్.థామస్ కోశాధికారి గా చిన్నపంగు చిన్న మల్లేష్,సహాయ కార్యదర్శులుగా ఇరుగు వినోద్,పాతకోటి అఖిల్,నందిపాటి రవి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో మండల ఎం ఆర్ పి ఎస్ ప్రధాన కార్యదర్శి చిన్నపంగు మధు, ఎం స్ ఫ్ మండల అధ్యక్షులు బుడిగ అనిల్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# మలిదశ ఉద్యమకారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించండి....



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి7,తరంగాలు**

తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమస్య పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం చైర్మన్ రాపోలు నవీన్, బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు,చింతకిందికుమారస్వామి, వరంగల్ జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి పనాసప్రసాద్ విజ్ఞప్తి చేశారు మలిదశ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జేఏసీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జానపాడు దర్గా నుంచి సూర్యాపేట జిల్లా కేంద్రానికి చేపట్టిన పాదయాత్ర ప్రారంభోత్సవానికి హాజరైన వారు మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల ప్రచార సందర్భంగా నాటి పిసిసి అధ్యక్షులు నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మలి దశ ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో కూడిన ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారని అలాగే నెలకు 25 వేల రూపాయలు పెన్షన్ అందిస్తామని హామీ ఇచ్చి ఉన్నారని అట్టి హామీలను తక్షణమే అమలు చేయాలని వారు ప్రధానంగా డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో అకుంఠిత దీక్షతో పనిచేసి అనేక నిర్బంధాలకు లోనై, అనేక కేసుల పాలై జైళ్ల పాలై అసమాన త్యాగాలు చేసి 2001 నుంచి 2014 వరకు జీవితంలో అత్యంత విలువైన సమయాన్ని వెచ్చించి, కుటుంబాలకు దూరమై 1400 మంది విద్యార్థుల ఆత్మ బలిదానంతో ఏర్పడ్డ తెలంగాణకు నాడు బీజం వేసిన మలిదశ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చాల్సిన బాధ్యత పాలకులపై ఉందని వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఏఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలక రాజు శ్రీను,మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, ఏ ఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమ్రరాజు వెంకట్, సిపిఐ నాయకులు పోకల వెంకటేశ్వర్లు, కడియాలఅప్పయ్య, జేఏసీ నాయకులు ఇంజమూరి రాజేష్, రామ్ సైదులు, ఎస్ కే రఫీ, బొల్లేపల్లి సీతారాములు,ఇంతియాజ్ పాల్గొన్నారు.

# ఉత్తముడికి విధేయుడిగా ముందుకు సాగుతా....

**-కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు నరసింహరావు**



**మఠంపల్లి,జనవరి7,తరంగాలు**
తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి విధేయుడిగా ప్రజలతో మమేకమై ముందుకు సాగుతానని కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు మాఖం నరసింహరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకొని పోయి ప్రభుత్వపరంగా వచ్చిన నిధులతో పనులు పూర్తి చేయించినట్లు అదేవిధంగా తన స్వంత ఖర్చులతో కొన్ని పనులు పూర్తి చేస్తునట్లు తెలిపారు. గ్రామాలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి బ్రహ్మరథం పడుతున్నరని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలలో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# పట్టేటి బాలస్వామి మరణం చాలా బాధాకరం

**-రియల్ ఎస్టేట్ వ్యాపారులకుబిల్డర్స్ కుప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యంకల్పించాలి**
**-సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్**



**సూర్యాపేటజిల్లా బ్యూరో, జనవరి7,తరంగాలు**
రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సీనియర్ రియల్ ఎస్టేట్ వ్యాపారి, రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్ పట్టేటి బాలస్వామి మరణం అత్యంత బాధాకరమని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు, తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన పట్టేటి బాలస్వామి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. యూనియన్ లో క్రియాశీలక పాత్ర పోషించిన పట్టేటీ బాలస్వామి మరణం యూనియన్ కు తీరని లోటు అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు బిల్డర్స్ కు ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ రంగం వల్లనే ప్రభుత్వానికి అధిక ఆదాయం వస్తుందని చెప్పారు. తెలంగాణలో ఎంతోమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు బిల్డర్స్ రోడ్డు ప్రమాదంలో అనారోగ్యంతో, మరణించారని, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక జీవో తీసుకువచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు 10 లక్షల వరకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని విమర్శించారు. గతంలో మున్సిపాలిటీ ద్వారా ,మీసేవ కేంద్రాల ద్వారా ఎల్ ఆర్ ఎస్ కోసం ఎకరాకు పదివేల చొప్పున చెల్లించిన వారికి రిజిస్ట్రేషన్లు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక జీవో తేవాలని డిమాండ్ చేశారు. పది వేల రూపాయలు కట్టి ఎల్ ఆర్ ఎస్ కోసం ఎంతోమంది ప్రజలు ఎదురుచూస్తున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి మండాది గోవర్ధన్ గౌడ్, పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, రాపర్తి జానయ్య, గిరీశం, పట్టణ కార్యదర్శి పట్టేటి కిరణ్, కార్యదర్శి తండు సైదులు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కోడి లింగయ్య, పట్టణ కార్యదర్శి అయితగాని మల్లయ్య గౌడ్, సూర్యాపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి వెంకన్న, కనకయ్య, పట్టణ సహా కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, షేర్ సుధాకర్ రెడ్డి, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెసు గుండాల దాడిని నిరసిస్తూ రేవంత్ రెడ్డి

**దిష్టిబొమ్మ దహనందహనం చేసిన బిజెపి శ్రేణులు**






**ఆలేరు ఆర్సీ, జనవరి 07(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడిని నిరసిస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, ఓబీసీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు సూదగాని శ్రీహరి, బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు పైల్ల ప్రశాంత్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి లోడ్ మహేష్, మండల ఉపాధ్యక్షు బూడిది నరసింహ, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి మధు, గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య, భూత్ అధ్యక్షులు యాస వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు యాస శ్రీనివాస్ రెడ్డి,ఆకుల రవీందర్, పరకాల రాంబాబు గౌడ్, బండారు సాయి, బొజ్జ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్టేట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపిన హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ కృష్ణ




**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి7,తరంగాలు**
సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు పూర్వ అధ్యక్షులు, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు కు ఇటీవల రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో సావిత్రిబాయి జ్యోతిబాపూలే రాష్ట్ర అవార్డును నిర్వాహకులు అందజేసి ఘనంగా సన్మానించారు. ఒక మారుమూల గ్రామంలో జన్మించి ఉన్నత విద్యావంతుడుగా శ్రమించి తెలంగాణ బార్ అసోసియేషన్ కు అధ్యక్షులుగా సేవలందించడం మనందరికీ గర్వకారణం. అంతేకాకుండా ప్రతిష్టాత్మమైన తెలంగాణ స్టేట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా కూడా ఆయన ప్రస్తుతం సేవలందిస్తున్నారు. రాష్ట్ర హైకోర్టులో ఉన్నతమైన బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవిలో కొనసాగి తదుపరి అదే హైకోర్టులో మరొక ఉన్నతమైన రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పనిచేస్తుండటం చిన్ననాటి నుండి పట్టుదలతో కఠోర శ్రమతో పుస్తకాలతో సాగించిన పోరాటాలకి నిదర్శన ప్రతిఫలం ఉన్నతమైన హెూదాలో ఉండి కూడా అన్నా అంటే నేనున్నా అంటూ స్పందించే మానవతా హృదయం పల్లె నాగేశ్వరరావు ను మంగళవారం హైకోర్టు లోని తన కార్యాలయంలో కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలిపిన గోల్డ్ మెడలిస్ట్ ,అంబేద్కరిస్ట్, కవి, రచయితఅడ్వకేట్ డాక్టర్ కృష్ణ

## గాయపడిన కార్మికుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, జనవరి 07(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామంలో మూడు రోజుల క్రితం ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో గాయపడి యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మొగిలిపాక ప్రకాష్ ని మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి పరామర్శించి అతని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి సంబంధిత డాక్టర్లను, డాక్టర్ కమలేష్ , డాక్టర్ శ్రీనివాస్ లతో కూడా మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే సునిత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్నల్ ఇంజురీస్(గాయాలు) ఏమీ లేవని, బాడీ అంతా కూడా సిటీ స్కాన్ చేయించామని కాలిన గాయాలకు ప్లాస్టిక్ సర్జరీ చేస్తామని డాక్టర్లు చెప్పడం జరిగిందన్నారు. ప్రకాష్ త్వరలోనే కోలుకుంటాడని డాక్టర్లు ఇచ్చిన సమాచారం. మాజీ ఎమ్మెల్యే వెంట రామాజీపేట సర్పంచ్ మొ గిలిపాక రమేష్ నిత్యం అంటే మూడు రోజులుగా పేషంట్ తోనే ఉంటూ కావాల్సిన సేవలు అందిస్తున్నారు.

## హజరత్ ఖ్వాజ గరీబ్ నవాజ్ గంధం మరియు ఉర్సు శుభాకాంక్షలు



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి7,తరంగాలు**
హజరత్ ఖ్వాజ గరీబ్ నవాజ్ సందల్ మరియు ఉర్సు సందర్భంగా కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. సూర్యాపేట పేట జిల్లా కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో రెండు రోజుల పాటు ఖ్వాజ గరీబ్ నవాజ్ ఉర్సు ఉత్సవాలు రెండో రోజు అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయి. మొదటి రోజు హజరత్ ఖ్వాజ గరీబ్ నవాజ్ గంధం ఊరేగింపు అంగరంగ వైభవంగా పూర్తి చేసుకొని రెండో రోజు హజరత్ ఖ్వాజ గరీబ్ నవాజ్ ఉర్సు మహెూత్సవం జరుగుతుంది. సోమవారం రోజున ముజావర్ల ఆధ్వర్యంలో హజరత్ ఖ్వాజ గరీబ్ నవాజ్ గంధం ఊరేగింపు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆసిఫ్ అలీ , ఫాహిద్ బాబా, వస్తి బాబా, ముస్లిం మైనారిటీ నాయకులు ఎండి మునీర్, నసీర్ ఉద్దిన్, మస్తాన్, వాసిల్,వస్సి,సహర్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

## మీ క్షేమం మాధ్యేయం ఏసీపీ అంబాటి నరసయ్య




**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 07(తరంగాలు) :**
మండల కేంద్రం లో అంబేద్కర్ సెంటర్ వద్ద పోలీసులు వినూత్న ప్రచారానికి తెర లేపారు. రోడ్డు భద్రత నియమాల అమలులో భాగంగా ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు కారులో ప్రయాణించే వ్యక్తులు సీటు బెల్ట్ పెట్టుకోవాలని రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరుతున్నారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట ఏసీపీ అంబాటి నర్సయ్య, మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వాహనదారులకు హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేశారు. మీరు ఇంటికి క్షేమంగా వెళ్లాలని మీకోసం మీ కుటుంబాలు వేచి చూస్తూ ఉంటాయని కావున కనీస భద్రత నియమాలు పాటించకపోతే ఇబ్బందులు తప్పవని గుర్తు చేశారు. మన నిర్లక్ష్యమే మన కుటుంబానికి మనల్ని దూరం చేస్తుందని కావున నిర్లక్ష్యాన్ని వీడి నియమాలు పాటించి ప్రాణాలను రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసరావు ఎస్ఐ రామ్ చరణ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వర్ఫ్ బోర్డు చైర్మన్ ని మర్యాదపూర్వకంగా

**-కలిసిన టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ ఎండి. అజీజ్ పాషా**



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి7,తరంగాలు**
రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి యన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచనతో మంగళవారం హైదరాబాద్ లో రాష్ట్ర వక్స్ బోర్డు కార్యాలయంలో వక్స్ బోర్డు రాష్ట్ర చైర్మన్ ని కలిసి సూర్యాపేట జిల్లా పరిధిలో ఉన్న మసీదుల అభివృద్ధికి, అపరిక్షితంగా ఉన్న పలు సమస్యలు పరిష్కరించాలని అన్యాక్రాంతమవుతున్న వర్ఫ్ భూములను కాపాడాలని ఈ సందర్భంగా ఎండి.అజీజ్ పాషా కోరడం జరిగింది. స్పందించిన రాష్ట్ర బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ మాట్లాడుతూ వర్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షిస్తానని,ఇంతవరకు వేతనాలు రాని మౌజన్, ఇమామ్,కొత్తగా దరఖాస్తు చేసుకుంటే వేతనాలు అందిస్తామని అలాగే రాబోయే రంజాన్ మాసంలో మసీదుల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేస్తామని ముస్లిమ్స్ మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు హుజూర్ నగర్ ఎన్.ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు షేక్ ముస్తఫా ,రఫీ,మోహిన్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలి

**-29రోజులుగా సమ్మె చేస్తున్నా...పరిష్కరించకపోవడం బాధాకరం**

**-పే స్కేల్ అమలు చేసి...ఉద్యోగ భద్రత కల్పించాలి**

**-బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి7,తరంగాలు**
ఇరవై ఏళ్లుగా పాఠశాల విద్య అభివృద్ధి కోసం పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల శిబిరానికి హాజరై వారికి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షలోని అన్ని విభాగాలలో దాదాపు 19,600 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారని, ఏండ్ల తరబడిగా వారు చాలీ చాలని వేతనంతో జీవితాలు నెట్టుకొస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తున్నారని, అదేవిధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు కూడా న్యాయం చేయాలన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ఈ సమగ్ర శిక్ష కార్యక్రమం ప్రారంభమైందని, ఇపుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పే స్కేల్ ఇస్తున్నారని, తెలంగాణలో కూడా అమలు చేసి వారిని ఆదుకోవాలన్నారు.తమ విధులనే కాకుండా ప్రభుత్వం అప్పగిస్తున్న ప్రతి పనినీ సమర్థంగా నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగుల మాదరిగానే విధులు నిర్వహిస్తున్నా కూడా వారికి పనికి తగిన వేతనం అందడం లేదన్నారు.ప్రతి ఉద్యోగికి 10 లక్షల రూపాయల జీవిత బీమాతో పాటు ఆరోగ్య బీమా రూ.10 లక్షల సౌకర్యం కల్పించాలని,ఎస్ఎస్ఏ ఉద్యోగులు పదవీ విరమణ చేస్తున్న వారికి, చేసిన వారికి బెనిఫిట్స్ కింద రూ.25 లక్షలు ఇవ్వాలన్నారు.ప్రభుత్వ, విద్యాశాఖ నియామకాల్లో వీరికి వెయిటేజ్ కల్పించాలన్నారు.ప్రభుత్వం పాఠశాల విద్య అభివృద్ధికి అదిక ప్రాధాన్యం ఇస్తుందని, కానీ గత 29 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోవడం బాధాకరమని, ఇప్పటికైనా సిఎం స్పందించి వెంటనే వారితో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ చైర్మన్ గాలిగల్ల సాయిబాబా, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి రమణ, కోశాధికారి లక్ష్మీనారాయణ, తేజశ్రీ,,స్నేహలత, రాంబాబు, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులను పరిశీలించిన ఎంపీడీఓ రాములు నాయక్



**ఆలేరు ఆర్సీ, జనవరి 07(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సింగారం గ్రామంలో మంగళవారం రోజు ఎంపీడీఓ జె రాములు నాయక్ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. వీరివెంటా ఎంపీఓ ఎల్మినేటి లోకేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అంబోజు శేఖర్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## డిఎంహెచ్ఓకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్టీయుసీ నాయకులు అనిల్



**ఆలేరు ఆర్సీ, జనవరి 07(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మనోహర్ ని మంగళవారం రోజున కార్యాలయంలో కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఐఎన్టీయుసీ యాదాద్రి భువనగిరి జిల్లా క్యాలెండర్ను ఐఎన్టీయుసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ క్యాలెండర్ ఆవిష్కరణ అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్ప ప్రభాకర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం....

**-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి**



**నర్సంపేట జనవరి 07 తరంగాలు:**
హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ మూఖల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాణా ప్రతాప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కాస్త ప్రజా రోదనగా మారిందని ప్రజల దృష్టిని మరల్చడానికి రేవంత్ ప్రభుత్వం రోజుకొక కొత్త నాటకాన్ని తెరపైకి తెస్తున్నారని అన్నారు. బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీని పాతాళంలోకి తొక్కుతారని హెచ్చరించారు. రేవంత్ ప్రభుత్వం శాంతి భద్రతల పరిరక్షణలో పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. దేశంలో మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి దేశ ప్రజలు గర్వపడుతున్నారని మోడీ ప్రజా పాలన ముందు కాంగ్రెస్ పార్టీ చెల్లాచెదురు అయిందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే చేతకాక పార్టీ కార్యాలయాలపై వ్యక్తులపై వ్యవస్థలపై అక్రమ కేసులు బనాయిస్తూ పైశాచికానందం పొందుతున్న రేవంత్ రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం పై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి బేషరతుగా సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని రాణా ప్రతాపరెడ్డి హెచ్చరించారు.

## చెక్ బౌన్స్ కేసులో ఆరు నెలల జైలు

**-3 లక్షల నష్ట పరిహారం.**



**పినపాక ఆర్ సి /తరంగాలు**
తీసుకున్న రుణం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడంతో రుణం ఇచ్చిన వ్యక్తి చెక్ బౌన్స్ తో కోర్టును ఆశ్రయించగా, పూర్వాపరాలు పరిశీలించిన మెజిస్ట్రేట్ కంభపు సూరి రెడ్డి ఆరు నెలల జైలు శిక్షతో పాటు మూడు లక్షల నష్ట పరిహారం విధించారు. వివరాలిలా ఉన్నాయి. 2020లో మణుగూరుకు చెందిన కంకటాల నాగ వెంకట శ్రీనివాస్ బాయి కూనవరం నకు చెందిన మొహిద్ ముత్తుజా కు రూ.3లక్షలు రుణం ఇచ్చాడు. అందుకు గాను తీసుకున్న చెక్కును శ్రీనివాస్ బ్యాంక్ లో జమ చేయగా, బౌన్స్ అయింది. దీంతో బాధితుడు కోర్టులో కేసు దాఖలు చేయగా, సాక్షాధారాలు పరిశీలించిన మెజిస్ట్రేట్ కంభపు సూరి రెడ్డి మత్తుజా కి రూ. 3లక్షల జరిమానా విధించడంతో పాటు ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. నెల వ్యవధిలో 3 లక్షల నగదు కట్టని పక్షంలో మరో నెల కాలం జైలు శిక్షను అదనంగా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఫిర్యాదిదారుని తరుపున న్యాయవాదులు ఎస్వీ రమణారెడ్డి, బద్దం శ్రీనివాసరెడ్డి, సీహెచ్. గురు కృష్ణ లు వాదించారు.

## సూర్యాపేట డప్పుల కళా జాతాకు తరలిన మాదిగలు



**మఠంపల్లి, జనవరి7, తరంగాలు**
జిల్లా కేంద్రమైన సూర్యాపేట లో మహాజననేత మంద కృష్ణ మాదిగ, ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న మాదిగ ముఖ్య అతిథులు గా మంగళవారం జరుగుతున్న వేయి గొంతులు లక్ష డప్పుల కళాజాత కు మండల కేంద్రమైన మఠంపల్లి నుండి ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు ఆధ్వర్యంలో మాదిగ కళాకారులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో యం ఎస్ పి నియోజకవర్గ ఇంచార్జి బచ్చలకూరి ప్రసాద్ మాదిగ,సిహెచ్ కోటేశ్వరరావు, కడియం ఏసోబు, జోజి తదితరులు ఉన్నారు.

## సివిల్ సప్లయ్ హమాలీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**సీపీఐ మండల కార్యదర్శి ఆరెల్లి రవి**



**వర్ధన్నపేట,07జనవరి,తరంగాలు :**
సివిల్ సప్లయ్ హమాలీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి ఆరెల్లి రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం మండల కేంద్రంలోని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద సివిల్ సప్లయ్ హామీలలు చేస్తున్న నిరసన దీక్షకు సీపీఐ పార్టీ తరపున సంఘీభావం తెలిపారు.ఈ సందర్బంగా ఆరెల్లి రవి మాట్లాడుతూ సివిల్ సప్లయ్ హామీలల సమస్యలు పరిష్కరించడంలో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సివిల్ సప్లయ్ హమాలీల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం జీవో అమలు చేయడం లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే సివిల్ హమాలీల సమస్యలు పరిష్కరించాలని లేని యెడల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అన్ని సంఘాలతో సంయుక్తంగా నిరసనలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎండీ యాకుబ్,ఆరోగ్యం,నవాబ్,బిక్షపతి, సారయ్య,సాయిలు,పుష్ప సుజాత,ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి



**జఫర్గడ్ ప్రతినిధి జనవరి 7 (తరంగాలు):**
మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన పలువురు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంనికి గురికావడం జరిగింది. ఆ విషయాన్ని కడియం యువసేన నాయకులు మండల రాకేష్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించారు. మంగళవారం హనుమకొండ లోని కనకదుర్గ కాలనీ తన నివాసంలో ఇలబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులను స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కడియం యువసేన నాయకులు మండల రాకేష్ ఆధ్వర్యంలో వారికి అందించినారు. వారు సింగిరెడ్డి ఉమారానికి 60,000,చెక్కు , పెండ్లి కరుణాకర్ కు 22,000 చెక్కులను అందించినారు.

## పెన్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గా

**-మదూరి సోమన్న గౌడ్**



**వరంగల్ జనవరి 7 తరంగాలు:**
వరంగల్ జిల్లా టీ.జి.ఎన్.పి.డి.సి.ఎల్. పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సర్కిల్ కార్యదర్శిగా మదూరి సోమన్న గౌడ్ ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన జిల్లా పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సమావేశం లో సోమన్న గౌడ్ ఎన్నికైనారు. తనను జిల్లా పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సర్కిల్ కమిటీ కార్యదర్శి గా ఎన్నిక చేసిన టిజిఎన్పిడిసి ఎల్ కార్పొరేట్ అధ్యక్షులు బి. మొగిలయ్య, ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల మదన్ మోహన్ గౌడ్ లకు, కమిటీ సభ్యులకు సోమన్న గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పజెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని సోమన్న గౌడ్ హామీ ఇచ్చారు.

## క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలు అందజేసిన బిజెపి జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి



**ఆలేరు ఆర్సీ, జనవరి 07(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని తుక్కాపురం గ్రామంలో క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో పొన్నగాని రవీందర్,కానుగంటి మహేష్,బడికే కార్తీక్ ల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటుకు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ యువకులు శారీరక దృఢత్వం కోసం ఆటలు ఆడాలని సూచించారు.ఈ కార్యక్రమంలోమారుపాక అంజయ్య,బత్తుల నరసింహ,నెమ్మని గోపాల్,బద్దం మహేష్ రెడ్డి, ఆర్గనైజర్స్, తదితరులు పాల్గొన్నారు.

## బాంబుల కంపెనిలో గాయపడ్డ ప్రకాష్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ, జనవరి 07(తరంగాలు)** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరులో ఇటీవల బాంబుల కంపెనీలో బ్లాస్టింగ్లో గాయపడ్డ వారిని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్లో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్.మంగళవారం రోజు గాయపడ్డ మొగిలిపాక ప్రకాష్ కుటుంబాన్ని పరామర్శించిన బూడిద బిక్షమయ్యగౌడ్ మాజీ ఎమ్మెల్యే

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో పాల్గొన్న ఎంపీడీవో శ్రీవాణి





**చెన్నారావుపేట,జనవరి 07, తరంగాలు:** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జీడి గడ్డతండా గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు.ఈ సర్వేలో ఎంపీడీవో శ్రీవాణి ముఖ్యఅతిగా పాల్గొన్నారు. మంగళవారం గ్రామ సభ నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శ్రీవాణి పాల్గొని గ్రామ ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలోని ఉన్నటువంటి సమస్యలను తెలుసుకున్నారు.నూతన రోడ్డు వేయడం వల్ల డ్రైనేజీలు లేక వర్షాకాలంలో నీరు ఇండ్లలోకి వచ్చి అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. గ్రామంలోని గల్లీలలో సిసి రోడ్లు నిర్మించాలని గ్రామ ప్రజలు ఎంపీడీవో ను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ కృష్ణంరాజు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజక వర్గ అభివృద్ధి సంక్షేమంలో రాజీపడను





-అమరారం గ్రామపంచాయతీ సమీక్షా సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

- నియోజకవర్గానికి 4500 ఇల్లు మంజూరు తీసుకొస్తా.
- అధికారంలో ఉన్నప్పుడు చేయడం చేతకాని దద్దమ్మలే దిక్కు మాలిన మాటలు మాట్లాడుతున్నారని బీ ఆర్ ఎస్ పై మండిపాటు.
- అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచన.

**పినపాక ఆర్ సి /తరంగాలు** మండల పరిధిలోని అమరారం గ్రామ పంచాయతీలో మంగళవారం జరిగిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అమరారం గ్రామస్థులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు తిలకం దిద్ది, హారతులు పట్టి, పూలు చల్లుతూ భారీ జన సందోహంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో రూ 20 లక్షల వెచ్చించి నిర్మించిన సిసి రోడ్ల ను ప్రారంభించారు. అనంతరం అమరారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమీక్ష సమావేశంలో భాగంగా గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలు ప్రభుత్వ పథకాలు సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులపై రివ్యూ చేపట్టారు. శాఖల వారీగా తమ పనుల పురోగతిని వివరించిన అధికారులు, పెండింగ్ పనులను, ఆయా పనుల జాప్యానికి గల కారణాలను వివరించారు. ప్రధానంగా కొత్తూరు గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు



రావడంలేదని, గ్రామంలో రెండు వాటర్ ట్యాంకులు ఉన్నప్పటికీ శుభ్రం చేయడం లేదని, గేట్ వాల్ ల నిర్మాణం జరగలేదని, ఆరోపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. అధికారులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై బాధ్యతాయుతంగా పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో లబ్ధిదారులు మధ్యవర్తులను దళారులను ఆశ్రయించవద్దన్నారు. ఎవరైనా పథకాల పేరు చెప్పి డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. నియోజకవర్గానికి ఫస్ట్ ఫేజ్ లో 3500 ఇల్లు మంజూరు వస్తున్నాయని, ఇవి కాక, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో అదనంగా మరో 1000 ఇల్లు మంజూరు కు ప్రతిపాదించినట్లు ఎమ్మెల్యే పాయం తెలిపారు. ఇప్పటికే మండలంలో ఇంద్ర మహిళ సర్వే 90% పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ప్రతి నిరుపేదకు ఇల్లు మంజూరు చేస్తామని, ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇల్లు దెబ్బతిన్న వారికి మొదటి ప్రాధాన్యతలో ఇల్లు కేటాయిస్తామన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డి ల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఇళ్ళను ప్రారంభించినట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తూ, త్వరలోనే సన్న బియ్యం పంపిణీ కూడా సివిల్ సప్లై అధికారులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలోనే 56000 ఉద్యోగాలు కల్పించింది అని, అందులో భాగంగా ఉద్యోగాలు పొంది, ఈ మండలానికి వచ్చిన ఇద్దరు అధికారులను ఉదహరిస్తూ చూపించారు. నిరుద్యోగ యువతకు, పోటీ పరీక్షలు హాజరయ్య విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక భృతిని కల్పిస్తోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, క్షేమం తనకు రెండు కళ్ళు అన్నారు. నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధి లో రాజీ పడబోనన్నారు. కానీ బీ ఆర్ ఎస్ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు చేయడం చేతకాలేదని, ఇప్పుడు దిక్కుమాలిన మాటలు మాట్లాడుతూ, అధికారం లేక పిచ్చెక్కి లడాయి సృష్టిస్తున్నారన్నారు. ఇలాంటి వారిని ప్రజలు చీదరించుకున్నారని, వారిని పట్టించుకోవసరం లేదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు పట్టం కట్టి, అభివృద్ధికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, పినపాక మండల ప్రత్యేక అధికారి బీ తాతారావు, పంచాయతీరాజ్ డిఇ సత్యనారాయణ, తహశీల్దార్ నరేష్ ఎంపిడిఓ రామకృష్ణ, ఎం పీ ఓ వెంకటేశ్వరరావు, ఎంఈఓ కొమరం నాగయ్య, ఐకెపి ఎపిఎం జ్యోతి, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సివిల్ సప్లయీస్ హమాలీల సమ్మె విరమణ



**కేసముద్రం,జనవరి 7, (తరంగాలు)** గత ఏడు రోజులుగా సివిల్ సప్లై హమాలీలు చేస్తున్న సమ్మెను విరమిస్తున్నట్లు ఏఐటియుసి మండల కార్యదర్శి మంద భాస్కర్ తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలో ఒక ప్రకటనను విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయీస్ హమాలీ కార్మికుల ఎగుమతి,దిగుమతి హమాలీ రేట్ల ఒప్పందం అమలు చేస్తూ వెంటనే జి.ఓ. విడుదల చేయాలని,జనవరి 1 నుండి మంగళవారం వరకు 7 రోజులు జరిగిన రాష్ట్ర వ్యాపితంగా సమ్మెను కొనసాగిస్తుండగా ఎర్రమంజిలోని జలసౌధ ఇరిగేషన్ శాఖ రాష్ట్ర కార్యాలయంలో పౌరసరఫరాల శాఖా మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడవెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ తదితరులతో కూడిన ప్రతినిధి బృందంతో సమావేశం నిర్వహించారని అన్నారు.అక్టోబర్ 4న జరిగిన వేతన ఒప్పందం ప్రకారం హమాలీ రేట్లను వెంటనే పెంచి అమలు చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి,ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ మంత్రికి వివరించగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ 2 రోజుల్లో జి.ఓ.ను విడుదల చేస్తామని దానికి అనుగుణంగా సమ్మెను విరమించాలని కోరారని తెలిపారు. అక్టోబర్ 4న జరిగిన ఒప్పందంలో భాగంగా పెరిగిన హమాలీ రేట్ల బకాయిలను చెల్లించాలని కోరగా చెల్లిస్తామని అదే విధంగా స్వీపర్లకు, హమాలీలకు యూనిఫాం కుట్టుకూలితో సహా చెల్లిస్తామని, బోనస్‌ను రూ.7,500లు చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నామని, దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీటు బాక్సు రూ.900లకు పెంచిన అగ్రిమెంట్ ప్రకారం ఇస్తామని హమాలీలు ఆందోళన చెందొద్దని మంత్రి విజ్ఞప్తి మేరకు కార్మిక సంఘాల నాయకులు సమ్మెను విరమించారన్నారు. గత 7 రోజులుగా ఐక్యంగా సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేసిన సివిల్ సప్లయీస్ హమాలీ సోదరులకు మరియు సహకరించిన అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# నేల, నీటి సంరక్షణపై శిక్షణా తరగతులు



**కేసముద్రం,జనవరి 7, (తరంగాలు)** కేసముద్రం రైతు వేదిక లో నీరు మరియు భూమి యాజమాన్య శిక్షణ మరియు పరిశోధన సంస్థ( వాలంతరి ) రాజేంద్రనగర్,హిమాయత్ సాగర్ హైదరాబాద్ శాస్త్రవేత్తల వారి ఆధ్వర్యంలో కేసముద్రం వ్యవసాయ అధికారి వెంకన్న అధ్యక్షతన కేసముద్రం రైతు వేదికలో జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు నేల మరియు నీటి సంరక్షణ పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వాలంటరీ డైరెక్టర్ హైదరాబాద్ విజయ గౌరీ మరియు మహబూబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల హాజరై వాలంటరీ ఏడిఏ కె.సునీత, ఏవో ఎస్.అన్నపూర్ణ,ఎన్ ఈ టి ఏ ఎఫ్ ఐ ఎం డీజిఎం ఏఎస్ సుబ్బారావు ఈ కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు.అదేవిధంగా ఉపరపల్లి గ్రామం రైతు వేదికలో రైతులకు నేల మరియు నీటి సంరక్షణ యాజమాన్య పద్ధతులపై శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వర్షాధారిత ప్రాంతాలలో నేల మరియు నీటి సంరక్షణ పద్ధతులు,డ్రిప్ ఇరిగేషన్ మరియు స్పింకులర్ల ఇరిగేషన్ వాడకము,వర్షపు నీటిని నిలువ చేసే పద్ధతులను వివరించారు.నీటి కుంటలు,మల్చింగ్ విధానము,చిన్న చెక్ డాంలతో వర్షపు నీటి సంరక్షణ,బావులలో నీటిమట్టం పెంపుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు.నీరు మరియు భూమి సంరక్షణలో తీసుకోవలసిన జాగ్రత్తల మీద,వరి సాగులో నీటిని ఆదా చేసే పద్ధతులు,మెట్ట పంటలలో బిందు మరియు తుంపెర సేద్యం వలన కలిగే ప్రయోజనాల గురించి శిక్షణ ఇచ్చారు.ఈ యొక్క శిక్షణ కార్యక్రమం జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు రెండు రోజులు ఇవ్వనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ విజయనిర్మల తెలిపారు.అదేవిధంగా పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతుల మీద సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీఏవో ఆఫీస్ సాంకేతిక వ్యవసాయ అధికారి రాజు జిల్లాలోని ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ ఆధ్వర్యంలో విజయోత్సవ మోటార్ సైకిల్ ర్యాలీ





**-ఏకగ్రీవంగా ఎలమందల జగదీష్ (ఎలక్ట్రానిక్ మీడియా)**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** నగర నాయి బ్రాహ్మణ సంఘ ఎన్నికల్లో ఎలమందల జగదీష్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.సంఘ సభ్యులు,మిత్రులు రంగులు చల్లుకుని అభినందనలు తెలిపారు.రోటరీ నగర్ లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం సంఘం ఆధ్వర్యంలో నగరంలో ప్రధాన కూడళ్ళ ను కలుపుతూ భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ తనతో పాటు కార్యదర్శి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.నేటి నుంచి ఇంకా తనపై బాధ్యత పెరిగిందని,సంఘంలో ఉన్న ప్రతి సభ్యుడికి ఏ ఇబ్బంది వచ్చిన అందుబాటులో ఉండి ఎల్లవేళలా సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు.త్వరలో సంఘంలో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడికి సంఘం యొక్క ఐడి కార్డు ఇప్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురభి సైదులు, శ్రీరాముల విజయ్, అద్దంకి పాపారావు, సురభి సందీప్, కొలిపాక రాఘవేందర్, యలమందల శీను, దోమ కొండ నాగేశ్వరరావు, శ్రీపతి రామనాథం,యలవందల కోటయ్య,, శ్రీకాద శ్రీనివాస్, శ్రీరాములు సైదులు,శతకోటి వెంకటేష్,యలమందల రామారావు కొలిపాక రాఘవేంద్రరావు, వంగూరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతో ఒక ప్రాణమైన మనం కాపాడుకోగలగాలి

**-డ్రైవర్ల అతి వేగంతోనే అధిక ప్రమాదాలు**
**-మద్యం సేవించి స్టీరింగ్ పట్టుకోవద్దు**
**-క్యాబ్ డ్రైవర్లకు రోడ్డు రవాణా జాగ్రత్తలపై అవగాహన కల్పించిన ఆర్టీవో సురేష్ రెడ్డి**



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి7,తరంగాలు** రోడ్డు రవాణా జాగ్రత్తలపై అవగాహన పెంచుకొని ఒక ప్రాణమైన మనం కాపాడుకోగలగాలని జిల్లా రోడ్డు ట్రాన్స్పోర్ట్ అధికారి సురేష్ రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా ఫోర్ వీలర్ హైటెక్ బస్టాండ్ వద్దసూర్యాపేట లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్అధ్యక్షులు మరికంటి అంబేద్కర్ ఆధ్వర్యంలో క్యాబ్ డ్రైవర్లకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో అత్యధికంగా రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారని డబ్ల్యూహెచ్వో ద్వారా తెలుసుకొని కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఆ మరణాలను నివారించేందుకు రోడ్డు భద్రత మాసోత్సవాలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం రాష్ట్రంలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోగా 6 లక్షల మంది వికలాంగులుగా మిగిలారని వీరంతా 35 సంవత్సరాల యువకులేనని అన్నారు. వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని నడపవద్దని ఎక్కువగా ప్రమాదాలు అతివేగంతోనే జరుగుతాయని మద్యం సేవించి డ్రైవర్లు స్టీరింగ్ ముట్టుకోవద్దన్నారు. రోడ్ సిగ్నల్స్ ను ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. ఎం వి ఐ జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా డ్రైవర్లకు ఓపిక ఉండాలని వేగం కన్నా ప్రాణం మిన్న అని వాహనాలు నడిపే క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అరిగిన టైర్లతో వాహనాన్ని నడిపితే రోడ్డు ప్రయాణంలో పగిలే ప్రమాదం ఉందని దాంతో పెను ప్రమాదాలు చోటు చేసుకుంటాయన్నారు. ముందుగా వాహనం ఎక్కి స్టీరింగ్ పట్టుకున్న వెంటనే సెంటర్ మిర్రర్ ను సరి చేసుకుంటే వెనుక నుంచి వచ్చే వాహనాలు అన్ని కనిపిస్తాయని తెలిపారు. లాంగ్ డ్రైవ్ చేసినప్పుడు ప్రతి రెండు గంటలకు ఒకసారి విశ్రాంతి తీసుకోవాలన్నారు. నిద్ర మత్తులో ఉన్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లో డ్రైవింగ్ చేయవద్దని నిద్రమత్తు ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. అనంతరం రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారులను పూలమాలలు శాలువాతో ఘనంగా సత్కరించి రోడ్డు నియమాలు పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడుపుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో వెంకట్ వీరయ్య, కోటాచారి, సంతూశేఖర్, యుగంధర్ శ్రీను, ఉదయరెడ్డి, ప్రసాద్, అంబేద్కర్, క్యాబ్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**-ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకం చారిత్రాత్మకం**
**-సీఎం రేవంత్ చిత్రపటానికి ఎమ్మెల్యే నాగరాజు పాలాభిషేకం**



**ఐనవోలు, 07జనవరి,తరంగాలు :** రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేసిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.మంగళవారం ఐనవోలు మండలంలోని పున్నేలు క్రాస్ రోడ్డు వద్ద ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల చిత్రపటాలకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకం క్రింద ఏడాదికి ఎకరానికి 12 వేల రూపాయలు,కౌలు రైతుకు కూడా 12 వేల రూపాయలు ప్రకటించినందుకు ప్రజా ప్రభుత్వానికి రైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకం క్రింద ఏడాదికి ఎకరానికి 12 వేల రూపాయలు,కౌలు రైతుకు కూడా 12 వేల రూపాయలు ప్రకటించడం చారిత్రాత్మకమని, రైతుల సంక్షేమానికి ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు చేసి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మానిశేఖర్ రావు, ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి,పోలేపల్లి బుచ్చిరెడ్డి,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్,మాజీ ఎంపిటిసి బొల్లెపల్లి మధు గౌడ్,ఎస్టీ సెల్ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాకర సాంబయ్య,మండల మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్,ఐనవోలు మండల,గ్రామ స్థాయి నాయకులు,కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పతంగుల కోసం చైనా మాంజా వాడకం ప్రమాదకరం.

**-జిల్లాలో చైనా మాంజా వాడకం నిషేదం.**
**-నిబంధనలకు విరుద్ధంగా విక్రయించిన వినియోగించిన చర్యలు.**
**-సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**




**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి7,తరంగాలు** పతంగులు ఎగరవేయడానికి వాడే చైనా మాంజా వలన ప్రజలకు, జంతువులకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది అని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.సంక్రాంతి సందర్భంగా జిల్లాలో చిన్నపిల్లలు, పెద్దలు సరదా కొరకు ఎగరవేసే పతంగులకు నైలాన్, సింథటిక్ తో తయారు చేసినా చైనా మంజా వాడడం, వాడి పడేయడం వలన ప్రజలకు, పక్షులకు ప్రమాదాల వాటిల్లే అవకాశాలు ఉన్నాయని ఎస్పి తెలిపారు. కావున జిల్లాలో చైనా మాంజా విక్రయాలు, వినియోగాల పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందనీ, ఎవ్వరయినా నిలువ ఉంచిన, తయారుచేసినా, అమ్మినా, అమ్మడానికి ఎవ్వరయినా ప్రోత్సహించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. చైనా మంజా చెట్లకు, ఎలక్రిక్ తీగలకు తగిలి వేలాడి ప్రజలకు, జంతువులకు చుట్టుకుని ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని, ఈ మాంజా తగిలి కొన్ని ప్రాంతాలలో ప్రమాద సంఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. కావున విక్రయదారులు ఎవ్వరయినా చైనా మంజా నిలువచేసిన, అమ్మిన, వాడినా డయల్ 100 కి గాని, సమీప పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించగలరని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.

# ఖమ్మం బస్సు డిపో రోడ్ వెడల్పు చేయాలని రాస్తారోకో




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ప్రజా రవాణాకు తీవ్ర ఆటంకంగా మారిన ఖమ్మం బస్సు డిపో రోడ్ ను వెంటనే 80 అడుగుల రోడ్ గా వెడల్పు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం సీపీఎం పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం డిపో రోడ్ పై రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్,ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ మయూరి సెంటర్ నుంచి బైపాస్ రోడ్ వరకు డిపో రోడ్ వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వంలో రోడ్ ను వెడల్పు చేయకుండా కాంట్రాక్టర్ ల లాభాలు కోసం డివైడర్ లు కట్టి సమస్యను మరింత పెంచారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే రోడ్ వెడల్పు కు పూనుకోవాలి అని డిమాండ్ చేశారు.రోడ్ వెడల్పు లో ఏదైనా కుటుంబం నష్టపోతే తగిన పరిహారం చెల్లించి రోడ్ ను 80 అడుగుల రోడ్ గా వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి రోజూ వేలాది వాహనాలు ఈ రోడ్ పై ప్రయాణం చేయడం ఫలితంగా రోడ్ ఇరుకుగా మారి ట్రాఫిక్ జామ్ అవుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు.గత కొంత కాలంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేసామని తెలిపారు.రాబోయే కాలంలో ఖమ్మం మంత్రి జోక్యం చేసుకుని సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్,నాయకులు చింతల రమేష్,ప్రవీణ్,యర్రా మల్లికార్జున్,జె వెంకన్న బాబు,సిహెచ్ భద్రం,డి.వీరబాబు,భుక్యా ఉపేంద్ర నాయక్,మచ్చా సూర్యం,పి నాగేశ్వరరావు,ఎస్ కె.హుస్సేన్,పి వాసు,అంబటిపూడి సుధాకర్,మల్లికార్జున్ రెడ్డి ,గుమ్మడి బిక్షం,బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అభినందించిన సిపి




**తరంగాలు :** మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం చేపట్టిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు. మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం సంగెం జిల్లా పరిషత్తు హై స్కూల్ విద్యార్థులు డ్రాయింగ్ టీచర్ ఈశ్వర్ సహకారంతో సే నో టూ డ్రగ్స్ అనే నినాదం తో పనికి రాని కాగితాలతో రూపొందించిన ప్రచార సామాగ్రిని పోలీస్ కమిషనర్ సీపీ కార్యాలయంలో పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చిన్నారులు ప్రయత్నం అభినందనీయమని, పాఠశాల స్థాయి నుండి మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# తెలంగాణకే తలమానికంగా ఖమ్మం"ఖిల్లా"

-ఖిల్లా పై శరవేగంగా రోప్ వే నిర్మాణం
-పర్యాటక కేంద్రంగా ఖిల్లా గుమ్మం
-సందర్శకులను కట్టి పడేసేలా రోప్ వే
-పర్యాటకులకు కనువిందు చేసేలా సకల హంగులతో కూడిన వసతులు
-ఖిల్లా పైనే రెస్టారెంట్, మినీ థియేటర్,షాపింగ్ కాంప్లెక్స్,వ్యూ పాయింట్
-స్థలాలు టూరిజం శాఖకు అప్పగించండి
-నెలకొండపల్లి బౌద్ధ స్థూపం భక్త రామదాసు ధ్యాన మందిరం ఏర్పాట్లు
-కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడిన మంత్రి తుమ్మల
-పర్యాటక అభివృద్ధి సమీక్షలో మంత్రి తుమ్మల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖమ్మం ఖిల్ల తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా నిలిపేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు.గురువారం హైదరాబాదులోనే టూరిజం కేంద్ర కార్యాలయం హిమాయత్ నగర్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యాటక అభివృద్ధిపై,నెలకొండపల్లి బౌద్ధ స్థూపం,భక్త రామదాసు ధ్యాన మందిరం, ఖమ్మం నగరంలో నిర్మించతలపెట్టిన రోప్ వే పనుల పురోగతిపై తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మితా సబర్వాల్,ఎండీ ప్రకాశ్ రెడ్డి తో మంత్రి తుమ్మల ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా పై సందర్శకులకు ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పుతూ రోప్ వే సమకూరుస్తున్నట్లు వెల్లడించారు.ఖిల్లాపై రోప్ వే నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రోప్ వే బ్రిడ్జి లోయర్ పాయింట్ లకారం పార్క్ వద్ద ఏర్పాటు చేస్తే సాధ్య సాధ్యాలను అధ్యయనం చేయాలని అధికారులను సూచించారు.లేని పక్షంలో ఓల్డ్ మున్సిపల్ కార్యాలయం నుంచి ఏర్పాటు చేసేలా చూడాలన్నారు.పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం అలసత్వం లేకుండా త్వరితగతిన చేపట్టాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.సందర్శకుల వాహనాలకు ప్రత్యేక స్థలం పార్కింగ్ కేటాయించి అందులో పార్కింగ్ చేసిన పిదప ప్రత్యేకంగా సమకూర్చిన బ్యాటరీ వాహనాల్లో రోప్ వే లోయర్ పాయింట్ కు వచ్చేలా చర్యలు చేపట్టాలని



సూచించారు.పార్కింగ్ కోసం సువిశాల మైదానం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.టూరిజం హబ్ గా ఖమ్మం ఖిల్లా ను మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎక్కడ కూడా నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నట్లు వెల్లడించారు.శరవేగంగా నిర్మాణ పనులు సాగేందుకు, నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.నాణ్యతకు పెద్దపీటఖమ్మం జిల్లాను పర్యాటక కేంద్రంగా వర్ధిల్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు.ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లా లో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం ఆధ్యాత్మిక శోభకు నిలయంగా ఉందన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు వద్ద పర్యాటక అభివృద్ధి చేపట్టాలని, అలాగే మున్నేరుపై తీగల వంతెన నిర్మాణం ఖమ్మం జిల్లాకు మణిహారంగా నిలుస్తుందన్నారు.కాకతీయుల కాలంనాటి ఖమ్మం ఖిల్లా కు పూర్వ వైభవం తీసుకువచ్చేలా ఒక అద్భుత కట్టడానికి సాక్ష్యంగా నిలిచే ఖిల్లాను అన్ని హంగులతో ఖిల్లాను రూపురేఖలను మారుస్తున్నట్లు వెల్లడించారు.పర్యాటక గుమ్మం ఖమ్మం ఖిల్లా అనే రీతిలో అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.ప్రతినిత్యం ఐదు నుంచి పదివేల మంది సందర్శకులు ఖిల్లాకు వచ్చేలా అన్ని చర్యలు,ఏర్పాట్లు చేయాలన్నారు.సందర్శకులకు ఎక్కడా కూడా ఇబ్బందులు కలక్కుండా హంగులతో కూడిన ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.హంగులతో రూపురేఖలు మారనున్న ఖిల్లా ఖిల్లా పై అన్ని అంగులతో పర్యాటకులను కట్టిపడేసేలా ఏర్పాట్లు అద్భుతంగా ఉండాలని మంత్రి తుమ్మల ఆదేశించారు.ఖమ్మం ఖిల్లా పై రోప్ వే తో పాటు అమ్యూస్ మెంట్ పార్కులు,ఖిల్లా పై మినీ థియేటర్,రెస్టారెంట్,షాపింగ్ మాల్స్,వాటర్ ఫౌంటెన్,వ్యూ పాయింట్ మరియు లైటింగ్ అద్భుతంగా తీర్చిదిద్దాలని అన్నారు.సాంప్రదాయం బద్ధమైన వంటకాలు చేసేలా చూడాలన్నారు.ఖిల్లా ఆధునికరణ పనులు పటిష్టంగా చేపట్టాలన్నారు.ఖమ్మం ఖిల్లా అభివృద్ధి పనుల పురోగతిపై సమావేశం నుండే మంత్రి తుమ్మల జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడారు.పలు పనులపై కీలక ఆదేశాలు జారీ చేశారు,ఎప్పటికప్పుడు పనులు పురోగతిపై సమీక్షించాలని మంత్రి ఆదేశించారు.ఖిల్లా పై రోప్ వే నిర్మాణం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు.పర్యాటక శాఖకు అవసరమైన భూమిని అప్పగించేలా రెవెన్యూ యంత్రాంగానికి మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు.సుందరికరణ పనులకు అవసరమైన నిధులను మున్సిపల్ కార్పొరేషన్ నుండి మంజూరు చేయాలని సూచించారు.ఇందుకోసం నియోజకవర్గ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ సైతం ఇస్తానని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

**పేదల.. పెద్దాసుత్రిలో ఫ్రీజర్ల ఏర్పాటుకు రూ.8లక్షలు మంజూరు**

**వివరాలు వెల్లడించిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి మార్చురీలో శీతల శవ పేటికలు (ఫ్రీజర్లు) ఏర్పాటుకు ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి రూ.8 లక్షలు మంజూరు చేశారు.ఈ మేరకు.. కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.గతేడాది అక్టోబర్ 22వ తేదీన ఖమ్మం ఎంపీ పెద్దాస్పత్రిని సందర్శించిన సందర్భంలో ఫ్రీజర్ల కొరత ఉందని సూపరింటెండెంట్ ద్వారా తెలుసుకున్నారు. దీంతో ఎంపీ స్పందించి.. ఫ్రీజర్లు ఏర్పాటు చేయిస్తామన్నారు.ఈ క్రమంలో ఆరు ఫ్రీజర్ల కొనుగోలుకు ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ.8 లక్షలను కేటాయించారు. సత్వరమే సమకూర్చాలని తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్, అధికారులు, వైద్య సిబ్బంది ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

## పాదూరి రామ సుందర్ రెడ్డి జ్ఞాపకార్థం అన్న ప్రసాద వితరణ





**నల్గొండ ఆర్సీ, మంగళవారం 07,తరంగాలు :**
పాదూరి రామ సుందర్ రెడ్డి జ్ఞాపకార్థం ఛాయా సోమేశ్వరాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ మంగళవారం పానగల్ లోని ఛాయా సోమేశ్వర స్వామి ఆలయంలో హైదరాబాదుకు చెందిన పాదూరి రామ సుందర్ రెడ్డి జ్ఞాపకార్థం అయ్యప్పదీక్షా స్వాములకు, శివ స్వాములకు,భక్తులకు దేవత వృక్షాల కింద సుమారు 500 మందికి అన్న ప్రసాద వితరణ వనభోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణిపాదూరు కరుణ, ఆలయ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, కుటుంబ సభ్యులు రవి కాంత్ రెడ్డి, శశికాంత్ రెడ్డి, స్రవంతి, నాగార్జున రెడ్డి, పాదురి రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్వేతా రెడ్డి హరీష్ అర్చకులు అజయ్, ఉదయ్, రుద్రసేనా సభ్యులు ధారా వెంకట్, కాసర్ల శేఖర్ రెడ్డి, హరిబాబు, గుండగోని సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లసం: సతీష్ భట్



**ఆలేరు ఆర్సీ, జనవరి 07(తరంగాలు) :**
క్రీడలతో మానసికోల్లసంగా ఉంటుందని అదేవిధంగా శరీర దృఢత్వం పెరుగుతుందని ఎలాంటి మైండ్ ప్రెజర్ఉండదని బిఆరేస్ జిల్లా నాయకులు సతీష్ భట్ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని బీసీ కాలనీలో గల యువభారత్ యూత్ కు వాలీబాల్ మరియు నెట్ లను అందజేయడం జరిగింది. సతీష్ భట్ మాట్లాడుతూ యువతకు తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఇవే కాకుండా క్రీడలకు సంబంధించిన ఏవైనా తన తరపున అందిస్తానని అన్నారు. అదేవిధంగా యువతకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు. యువభారత్ యూత్ అధ్యక్షుడు దండ్ల బాల నరసింహకి వాలీబాల్ మరియు నెట్లను సతీష్ భట్ అంద చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువభారత్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్ది తెచ్చిన నిధులకు కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టడం సిగ్గుచేటు...

**-మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మచ్చిక నర్సయ్య**

**నర్సంపేట జనవరి 07 తరంగాలు:**
టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పల్లెలు, తండాలపై ఉన్న ప్రేమతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పటి గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ల సహకారంతో నియోజకవర్గంలోని అన్ని తండాలకు అభివృద్ధి అందించాలనే లక్ష్యంతో నియోజకవర్గంలో 34 కోట్ల 50 లక్షలతో అన్ని తండాలకు బీటి రోడ్లను మంజూరు చేయించడం జరిగిందని అట్టి నిధులను సంవత్సరకాలంగా పనులు చేయకుండా టెండర్లను రద్దు చేసి మళ్లీ అవే నిధులను మేము తెచ్చాము అని కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించడం కాంగ్రెస్ నాయకుల సిగ్గుచేటని బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మచ్చిక





| | | | | | |
|---|---|---|---|---|---|
| Warangal | Chennaraopet | 1) PR Road Chandruthanda to Desalathanda of Pullaiahbodu (GP) from Km 0/0 to 0/800 | 64.00 | | |
| | | 2) R & B Road Lingagiri to Bapunagar via BhaguvanThandaof Bapunagar (GP) from Km 0/0 to 2/000 | 150.00 | | |
| | | 3) Ameenabad PR Road to Dubbathanda via PathinaikThanda, Bojya Thandaof PathinaikThanda (GP) from Km 0/0 to 2/000 | 150.00 | 9.30 | 704.00 |
| | | 4) Konapuram X Road to BheemlaThanda via RamsinghThanda of Gurijala (GP) from Km 0/0 to 1/500 | 110.00 | | |
| | | 5) Upparapally R & B Road to Megythadna of Upparapally (GP) in Chennaraopet (M) from Km 0/0 to 3/000 in Warangal District | 230.00 | | |
| Warangal | Nekkonda | Providing BT Road from 1) TW Road Ajmeera Mangyathanda to Nandyathanda via Kosakanchathanda, Sepavaththanda of Ajmeera Mangyathanda (GP) from Km 0/0 to 1/600 | 128.00 | | |
| | | 2) Nandyathanda to Kattukaluvathanda of Bollikonda (GP) in from Km 0/0 to 3/500 | 270.00 | 8.70 | 886.00 |
| | | 3) R & B Road RamannakuntaThanda to ResulabodoThanda via Upputhanda of Ramannakunta(GP) from Km 0/0 to 1/600 | 128.00 | | |
| | | 4) TW Road Nandhya Thanda to Maloth Swamy Naik Thanda of Bollikonda (GP) from Km 0/0 to 1/000 | 80.00 | | |
| | | 5) Harichandru Thanda to Lalu Thanda of Madipally (GP) from Km 0/0 to 1/000 in Nekkonda (M) | 80.00 | | |
| Warangal | Narsampet | Improvements to Naguralapally to R&B road via Parshanaik Thanda and Narayana Thanda for a length of 3.0 Km in Warangal District | 250.00 | 3.00 | 250.00 |
| | | Narsampet Total | | 42.35 | 3256.00 |

నర్సయ్య మండిపడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని నాగుర్లపల్లె గ్రామంలో నర్సయ్య మాట్లాడుతూ నాగుర్లపల్లె గ్రామం నుండి పర్ష నాయక్ తండా వరకు జీవో నెంబర్ 260 ఎస్టిఎస్డిఎఫ్ నిధుల ద్వారా రూ.2 కోట్ల 50 లక్షల నిధులతో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బిటి రోడ్డు మంజూరు చేయించడం జరిగిందని ప్రస్తుత ఎమ్మెల్యే మాధవరెడ్డి సంవత్సర కాలంగా రోడ్డు పనులు చేయకుండా టెండర్లను రద్దుచేసి అభివృద్ధిని అడ్డుకున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన అభివృద్ధి నిధులకు నేడు కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి మేము నిధులు తెచ్చామని చెప్పుకోవడం విడ్డూరమన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది నర్సంపేట నియోజకవర్గ రోడ్ల అభివృద్ధికి తెచ్చిన నిధులను ఆలస్యం చేయకుండా సద్వినియోగం చేసుకొని అన్ని తండాలకు గ్రామాలకు బీటీ రోడ్లను త్వరగా నిర్మించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొర్ర రామ్ లాల్, ఏలకంటి మురళి, జువ్వాడి కుమారస్వామి, గన్నోజు నందు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన 600 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

**-అర్బన్ సీఐ భాను ప్రకాష్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
ఖానాపురం హవేలీ : అక్రమంగా నిల్వ చేసిన 600 బస్తాల రేషన్ బియ్యం అర్బన్ సీఐ భాను ప్రకాష్ పట్టుకున్నారు.ప్రజా పంపిణీ బియ్యంతో దందా చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ అన్నారు.ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇండస్ట్రియల్ ప్రాంతాలో అక్రమంగా పాత రైస్ మిల్లులో 600 బస్తాల రేషన్ బియ్యాన్ని నిల్వ చేసినట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఖానాపురం హవేలి పోలీసుల ఆధ్వర్యంలో సోదాలు చేసి పట్టుకున్నారు.ఈ బియ్యం ఎక్కడి నుంచి



సేకరించి ఎక్కడికి తీసుకెళ్తున్నారు.ఎవరు ఈ పనికి పురామయించారు అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారని, ప్రాథమికంగా షేక్ నజీర్ 28 సం,,అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలనే పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీసులు అధికారులు అక్రమ వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. అక్రమ వ్యాపారం చేస్తున్న నిర్వాహకులపై కేసు నమోదు చేయడంతో పాటు తరచూ నేరం చేస్తూ పట్టుబడితే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర సరిహద్దు రవాణాపై నిఘా పెట్టామని, తనిఖీలు ముమ్మరం చేశామని ఇలాంటి అక్రమార్కులపై కఠినంగా వ్యవహరిస్తామని వెల్లడించారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి














**-ఐనవోలు జాతర పై ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమీక్ష సమావేశం**

**-అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేయాలి**

**-వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**ఐనవోలు,07జనవరి,తరంగాలు :**
శ్రీ మల్లికార్జున స్వామి జాతరకు వచ్చే అశేష భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని వర్దన్నపేట ఎమ్మెల్యే కేర్ నాగరాజు అధికారులను ఆదేశించారు.ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్భహించారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తగు సలహాలు సూచనలు చేశారు.ఈ సమీక్ష సమావేశంలో వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,నగర మేయర్ గుండు సుధారాణి, టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు,జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తనాజీ వాకాడే తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ భక్తులు లక్షలాదిగా తరలి వచ్చే ఐనవోలు మల్లిఖార్జున స్వామి వారి జాతరను జిల్లా ఉన్నతాధికారులు, ఎండోమెంట్ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమష్టిగా పనిచేసి జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సంతృప్తి కలిగేలా శాశ్వత ఏర్పాట్లు చేయాలని సూచించారు.ముఖ్యంగా మంచి నీరు వసతి, మరుగు దొడ్లు,పారిశుద్యం,క్యూ లైన్లను క్రమబద్ధీకరించి అందులో వేచి ఉన్న భక్తులకు మంచి నీటి వసతి,మహిళా భక్తుల సౌకర్యార్థం జల్లు స్నానాలు,దుస్తులు మార్చుకొనే గదులు,ఆరోగ్య శిభిరాలు ఏర్పాటు తదితర అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. పోలీస్,విద్యుత్, హెల్త్, రెవెన్యూ, మండల పరిషత్,మున్సిపాలిటీ,మిషన్ భగీరథ,ఆర్ అండ్ బి,పిఆర్,ఆర్టీసీ,ఎక్సైజ్,ఫైర్, ఐబీ తదితర శాఖల అధికారులు ఎండోమెంట్ అధికారులతో సమన్వయం చేసుకొని జాతరను విజయవంతం చేసే దిశగా ప్రణాళికా తయారు చేసుకొని విజయవంతం చేయాలని సూచించారు. అలాగే సంక్రాంతి రోజు జరిగే పెద్ద రథం నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు,అవరోధాలు తలెత్తకుండా కంట్రోల్ చేయాలన్నారు.మహా శివరాత్రి రోజు పెద్ద పట్నం వేసినప్పుడు తొక్కిసలాటలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జాతరలో విక్రయించే పూజా సామగ్రి,కొబ్బరి కాయల ధరలు సాధారణ స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత:

**-డిప్యూటీ మేయర్**



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ వజ్ర పుష్పక్ రోడ్ లో పారిశుద్ధ్య నిర్వహణలో ప్రతి సోమవారం కూరగాయల మార్కెట్ నిర్వహణ వలన పేరుకుపోయిన వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులకు చెప్పి తొలగించారు.డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని, మన చుట్టు ప్రక్కన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని,ఎప్పటికప్పుడు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేస్తూ,కార్పొరేషన్ పరిధిలో రోడ్లు,పరిసరాలు,వివిధ సముదాయాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ సుపర్వైజర్లకు,సిబ్బందికి సూచించారు. అదే విధంగా స్థానిక ప్రజలు నెలకొన్న రోడ్ ప్యాచ్ వర్క్ పనులు వంటి పలు సమస్యలు వివరించగా వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సుకృత రెడ్డి, సైట్ ఇంజనీర్ అరుణ్, ఫీల్డ్ ఇంజినర్ శివ, సూపర్వైజర్లు సురేష్, దశరథ్, సురేఖ, నర్సింగ్ రావు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ మంగళవారం ఉదయం శానిటేషన్ విసిట్





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య అగర్వాల్ మంగళవారం ఉదయం శానిటేషన్ విసిట్ లో భాగంగా అసిస్టెంట్ కమిషనర్ తో కలిసి 21 ,22 ,45 ,50, డివిజన్లో పర్యటించారు.21,22వ డివిజన్లో పర్యటించి రోడ్డు శుభ్రం చేస్తున్నటువంటి స్వీట్ మెషిన్ ని పరిశీలించి రోజుకి ఎన్ని కిలోమీటర్లు రోడ్లన్నీ ఈ మిషన్ ద్వారా శుభ్రపరుస్తున్నారు. స్లీపింగ్ మిషన్ ఎక్కడెక్కడ పనిచేస్తుంది అనే వివరాలను అక్కడ సానిటరీ జవాలని అడిగి తెలుసుకోవడం జరిగినది.అంతే ఆ డివిజన్లో వర్కర్స్ ఎంతమంది వచ్చారు ఎంతమంది ఆబ్సెంట్ ఉన్నారు అనే వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగినది . 45 డివిజన్లో పర్యటించి అక్కడ పనిచేస్తున్నటువంటి శానిటేషన్ వర్కర్స్ తో మాట్లాడుతూ రోజు ఏ సమయానికి వస్తున్నారు డివిజన్ వారీగా శానిటేషన్ ప్లాన్ ఉందా లేదా అనేది సంబంధిత జవాన్ ని అడిగి తెలుసుకోవడం కాలువలు రోడ్లు శుభ్రం చేస్తున్నారా లేదా ఎన్ని రోజులకు ఒకసారి శుభ్రం చేస్తున్నారు శుభ్రం చేస్తున్న విధానాన్ని కమిషనర్ పరిశీలిచి ,50 డివిజన్లో పర్యటించగా అక్కడ పార్కు వద్ద చెత్తకుప్పలని శుభ్రం చేయకుండా ఉండటం గమనించిన కమిషనర్ సంబంధిత సానిటరీ ఇన్స్పెక్టర్ ని ఎందుకు శుభ్రం చేయలేదని ప్రశ్నించారు. తక్షణమే శుభ్రం చేసి కుప్పలని తీసివేయాలని సానిటరీ ఇన్స్పెక్టర్ కి చెప్పడం జరిగినది సానిటరీ ఇన్స్పెక్టర్ ని ఎందుకు శుభ్రం చేయలేదని మీరు పరిశీలిస్తుంది ఇదేనా అని ప్రశ్నించారు ప్రతి సానిటరీ ఇన్స్పెక్టర్ వారి సంబంధిత డివిజన్లో ప్రతిరోజు పర్యటించి జవాన్లు పరిధి తీరు ఎలా ఉన్నదనేది వారికి సంబంధించిన అన్ని డివిజన్లో పరిశీలించాలని ఆదేశించడం ఆదేశించారు.

## ఎన్ఎండిసి కర్మాగారంలోని కాంట్రాక్టు కార్మికులకు నెలకు కనీస పనిదినాలు ఇవ్వాలి

**-రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో కొత్తగూడెం :**
పాల్వంచలోని ఎన్ఎండిసి కర్మాగారంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస పనిదినాలు చూపించాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు.మంగళవారం ఎన్ఎండిసి అధికారులు ఎం.శ్రీధర్,డి.రాజు లతో కొత్వాల,సాబీర్ పాషా సమావేశమయ్యారు.గత 30 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో ఎన్ఎండిసి లో పనిచేస్తున్న 51 మంది కాంట్రాక్టు కార్మికులకు వేతన దినాలు సరిపోకపోవడాన్ని వారు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.స్పందించిన అధికారులు కార్మికులకు నెలకు 10 పని దినాలు కల్పించనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎండిసి అధికారులు ఎం.శ్రీధర్,డి.రాజు, ఐ ఎన్ టి యు సి కార్యదర్శి బానోత్ బాలు నాయక్,అధ్యక్షులు సకినాల కోటేశ్వరరావు,ఏఐటీయూసీ కార్యదర్శి అల్లి కాంతయ్య, మానిక్ చంద్,కాంగ్రెస్ నాయకులు దారా చిరంజీవి,పులి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోమసాత్ బాపు బోగ్ బండార్ కార్యక్రమం



**మాడ్గుల్ తరంగాలు**
సోమసాత్ బాపు బోగ్ బండార్ కార్యక్రమం జర్పుల తండా గ్రామ పంచాయతీ లోని జంగు తండా లో నిర్వహించడం జరిగింది.సోమసాత్ బాపు దేవాలయం నుంచి ప్రముఖ పూజారి సీతారాం బావోజి విచ్చేసి పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాడుగుల మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు జర్పుల విజయ్ కుమార్ నాయక్, సేవ నాయక్, వెంకట్ రామ్, లక్ష్మ నాయక్, రాగ్య నాయక్, గోపి నాయక్, లచ్చిరాం నాయక్, రూప్ల నాయక్, పాండు నాయక్, జన్యా నాయక్, గోల్య నాయక్, లోక్య నాయక్, లింబుడు నాయక్, బొడ నాయక్, రాములు నాయక్, బిక్కు నాయక్ మరియు తండా వాసులు పాల్గొనడం జరిగింది.

# తల్లాడ మండలంలో ఇంటి ఇంటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

డాక్టర్ మట్టా రాగమయి దయానంద్






**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
తల్లాడ మండలం : తల్లాడ మండలం లో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఇంటింటికి సిఎంఆర్ఎఫ్ రిలీఫ్ చెక్కులను పంపిణీ చేశారు.రంగం బంజర గ్రామం,మల్సూర్ తండా,నూతన కల్,వెంగన్న పేట,కొత్త వేంకటగిరి,బిల్లీ పాడు,జగన్నాథ పురం,అన్నారిగూడెం,గోపాల్ పేట,మల్లవరం,తల్లాడ, నారాయణ పురం, కొడవటిమెట్ట, మంగాపురం, గొల్లగూడెం,పినపాక,వెంకటాపురం,కేశవ పురం,కుర్ణవెల్లి, కలకొడిమ, బస్వాపురం, ముద్దునూరు, రామానుజవరం,నారయ్య బంజర్, మిట్టపల్లి,అంజనాపురం మరియు తెలగవరం మొత్తం 27 గ్రామాల్లో ప్రతి ఇంటి, ఇంటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందించి, వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని పరామర్శించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు గురించి ప్రజలకు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వివరించారు.మొత్తం 27 గ్రామాలు 97 సిఎంఆర్ఎఫ్ చెక్కులు గాను సుమారు 35 లక్షలు నగదు ను లబ్ధిదారులకు అందించి ఈ నేల జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డు లు,రైతు బందు,పథకాలు అమలు గురించి ప్రజలకు వివరించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గం లో అన్ని పంచాయతీ ల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలి అని ఎమ్మెల్యే తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బట్టి,ఖమ్మం జిల్లా మంత్రి తుమ్మల,పొంగులేటి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి పూర్తి స్థాయిలో జరుగుతుందిని తెలిపారు.ఈ కార్యక్రమం లో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్,తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు,మహిళా,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు,సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం





**-కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**ఐనవోలు,07జనవరి,తరంగాలు :**
రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఫంక్షన్ హాల్ లో ఐనవోలు మండల పరిధిలోని వివిధ గ్రామాల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 77 మంది లబ్ధిదారులకు సుమారు 77 లక్షల 8వేల 932 రూపాయల విలువ గల చెక్కులను టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే వి అధికారి కేఆర్ నాగరాజు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు ఎంతోఅండగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం నిలుస్తుందని తెలిపారు.ఈ పథకం తెలంగాణ ప్రభుత్వం ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందుతుందన్నారు.కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు.ఐనవోలు మండల పరిధిలో ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని ఎవరైనా డబ్బులు వసూలు చేసినా కానీ తన దృష్టికి తీసుకువస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని,ఎవరికి ఒక రూపాయి కూడా ఇవ్వద్దని అర్హులను ఎంపిక చేసి ఖచ్చితంగా ఇస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకం ద్వారా ఏడాదికి 12,000 రూపాయలు అందిస్తుందన్నారు.10 ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జనవరి 26 తర్వాత కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు.వచ్చే కొత్త సంవత్సరం నాటికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన తులం బంగారం గ్యారెంటీ కూడా అమలులోకి రావాలని కోరుకుంటున్నాని అన్నారు.అదేవిదంగా మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 కి కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మానిశేఖర్ రావు, ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి,పోలేపల్లి బుచ్చిరెడ్డి,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్,మాజీ ఎంపిటిసి బొల్లెపల్లి మధు గౌడ్,ఎస్టీ సెల్ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాకర సాంబయ్య,మండల మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్,ఐనవోలు మండల,గ్రామ స్థాయి నాయకులు,కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ పనులను పరిశీలించిన డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు



**కుత్బుల్లాపూర్ జనవరి 7,తరంగాలు**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 20వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో కేకేఎం ఫేస్-1 నుంచి ఫేస్-5 వరకు రూ:1కోటి 20లక్షల రూపాయలతో జరుగుతున్న సీసీ రోడ్ పనులను డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, కాసాని సుధాకర్, గాజుల సుజాత, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, మునిసిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్బంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ నాణ్యతలో రాజీ లేదని,సీసీ రోడ్లు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని కాంట్రాక్టర్ అధికారులను ఆదేశించారు, అవకతవకలు జరిగితే సహించేది లేదని స్పష్టంగా కాంట్రాక్టర్కు చెప్పారు. ఈ కార్యక్రమం నాయకులు, మునిసిపల్ అధికారులు డీఈ వసంత, దాసయ్య, ఏఈ ప్రవీణ్, ఇంజినర్ శివ, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్, సత్యం వ్యాలీ, సత్యం హైట్స్ , జయ దీపిక అపార్ట్మెంట్ & స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ముఖేష్ ను హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి







**-టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ,చిర్రా రవి**
**-టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
జాతీయ మీడియా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను పాశవికంగా హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఖమ్మం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ,చిర్రా రవిలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) రాష్ట్ర నాయకత్వం పిలుపులో భాగంగా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ హత్యను నిరసిస్తూ మంగళవారం ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్ నుంచి మయూరి సెంటర్ మీదుగా జిల్లా పరిషత్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు ద్విచక్ర వాహనాలతో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను హత్య చేసిన నిందితులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... 120 కోట్ల రూపాయల రోడ్డు కాంట్రాక్ట్ పనిలో జరుగుతున్న అవినీతిని వార్త రూపంలో బయటపెట్టినందుకు జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ ను అత్యంత పాశవికంగా హత్య చేసి సెప్టిక్ ట్యాంక్ లో డెడ్ బాడీని దాచి పెట్టడం బాధాకరం అన్నారు.వృత్తి పరంగా వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ అవినీతిని బయటపెట్టె జర్నలిస్టులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు భద్రత కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు.జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించే విధంగా పటిష్టమైన చట్టాలు తీసుకురావాలని ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదినారాయణ డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.టి.వి ఉదయ్,మందుల ఉపేందర్, టీఎస్ చక్రవర్తి,వీడియో జర్నలిస్టు అధ్యక్షులు నాగరాజు,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా,శ్రీధర్ శర్మ, నగర కార్యదర్శిఅమరవరపు కోటేశ్వరరావు,ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు,కొరకొప్పుల రాంబాబు,కోశాధికారి బిక్కి గోపి,ఉపాధ్యక్షుడు ముత్యాల కోటేశ్వరరావు,సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి,టెంజూ నగర కార్యదర్శి కరీష అశోక్, సాయి, శ్రీనివాస్, నగేష్, వెంకటేశ్వరరెడ్డి, మోహన్, వెంకటేశ్వర్లు,బాబు,రాజేంద్రప్రసాద్, కృష్ణారావు,మక్కా రవీందర్,మీడియా ఇంచార్జ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలకు ఫిక్స్18 ఇవ్వాలి

**-సి.ఐ.టి.యు.డిమాండ్.**

**పాలేరు ఆర్సీ .07తరంగాలు.**
తెలంగాణ రాష్ట్రంలో ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని, పిఎఫ్ ,ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని ప్రమాద బీమా సౌకర్యం 25 లక్షలు ఇవ్వాలని, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజు ఖమ్మం రూరల్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. ఎం. వెంకటాయపాలెం. గ్రామంలో ఆశా కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ గత నెల డిసెంబర్ లో ఆశా కార్యకర్తల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లా కేంద్రాలలో బస్సుయాత్ర చాలా దిగ్విజయంగా జరిగిందని ముగింపు సభ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో వేలాది మంది ఆశా కార్యకర్తల తో ముగింపు సభ నిర్వహించారు. ఈ సభ సందర్భంగా ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కొరకు దశల వారి పోరాటాన్ని నిర్వహించాలని ఈ నెల జనవరి 10వ తారీఖున నియోజకవర్గ శాసనసభ్యుల ఇళ్ల ముందు ధర్నాలు విడుదపత్రాలు ఇవ్వాలని. 21 నుండి రిలే నిరాహార దీక్షలు ఫిబ్రవరి బడ్జెట్ వరకు కొనసాగించాలని బడ్జెట్ సమావేశాల సందర్భంగా చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలకు ఆశా కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సబ్ సెంటర్ బాధ్యులు మండల అధ్యక్ష కార్యదర్శులు బి మల్లేశ్వరి బోడా జ్యోతి జిల్లా నాయకులు సుభద్ర శ్రీవిద్య సబ్ సెంటర్ బాధ్యులు ఉమా పుష్ప లీలావతి లలిత నాగమణి సుజాత, ఉష ,అరుణ, సూరమ్మ, నీలిమ, నాగమణి ,కృష్ణవేణి, భాగ్యమ్మ ,సరస్వతి, రూపిని శరబమ్మ మమత ,తిరపమ్మ, భారతి, తదితరులు పాల్గొన్నారు.



# మిర్చి పంట విక్రయాలు సజావుగా జరిగేందుకు పకడ్బందీగా చర్యలు





**-అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి**
**-మార్కెట్ యార్డ్ వద్ద అవసరమైన భద్రత కల్పించాలి**
**-అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** మిర్చి పంట విక్రయాలు సజావుగా జరిగేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మిర్చి మార్కెట్ సీజన్ కార్యకలాపాలపై, మిర్చి రాబడులు,హెూం గార్డ్స్ కేటాయింపు, మిర్చి రేట్ హెచ్చు,తగ్గుదల,ఫైర్ ఇంజన్ ఏర్పాటు, మిర్చి యార్డులో సౌకర్యాలు, తదితర అంశాలపై మిర్చి ట్రేడర్లు, కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం, పోలీస్, ఫైర్, మునిసిపల్,మార్కెటింగ్,వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ప్రస్తుతం జిల్లాలో 59 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగు జరిగిందని,లక్షా 18 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి రావచ్చని అన్నారు.మన జిల్లాలోని మిర్చి యార్డుకు ఖమ్మం జిల్లాతో పాటు సూర్యాపేట,నల్గొండ,భద్రాద్రి కొత్తగూడెం,మహబూబాబాద్ జిల్లాల నుంచి పంట వచ్చే అవకాశం ఉందని అన్నారు. మన జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు,దేశాలకు కూడా మిర్చి పంట ఎగుమతి జరుగుతుందని అన్నారు.2021 -22 ఆర్థిక సంవత్సరంలో సరాసరి 17 వేల ధర వచ్చిందని,గత 2 సంవత్సరాలు ధర 20 వేలకు పైగా పోయిందని, అంతర్జాతీయ మార్కెట్ కారణాల వల్ల ప్రస్తుతం పంట వచ్చే సమయానికి ధర 14 వేలకు తగ్గిపోతుందనే అంచనా ఉందని అధికారులు తెలిపారు.మార్కెట్ యార్డులో సీసీ కెమెరా,టాయిలెట్స్,బయో మెట్రిక్ సిస్టం, మిర్చి గ్రేడింగ్ యంత్రాలు,మొదలగు వసతులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఖమ్మం ఏ.ఎం.సి.పరిధిలో 18 లక్షల బస్తాలను భద్ర పరిచేందుకు 19 కోల్డ్ స్టోరేజీలు ఉన్నాయని, ఖమ్మం మార్కెట్ యార్డులో మిర్చి సీజన్ సందర్భంగా అదనంగా 20 మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, మార్కెట్ యార్డ్ వద్ద భద్రత కోసం 20 మంది హెూం గార్డులను కేటాయించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ట్రాఫిక్ సమస్య రాకుండా వాహనాలను రెగ్యులేషన్ చేయాలని,ఖమ్మం మార్కెట్ యార్డ్ కు అన్ని మార్గాల నుంచి వచ్చే మిర్చి వాహనాలను నియంత్రిస్తూ వాహనాలు యార్డుకు అనుమతించి మార్కెట్కు వచ్చే అంతర్గత రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.మార్కెట్ యార్డు వద్ద మిర్చి పంట విక్రయాల నేపథ్యంలో అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉండేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు.విక్రయాల సమయంలో మార్కెట్ యార్డు దగ్గర పటిష్ట భద్రత,ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.మార్కెట్ దగ్గర పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ.అలీమ్,ఏసిపి యు.ఎస్.రాజు,నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీఉల్లా,జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య,జిల్లా అగ్నిమాపక అధికారి బి.అజయ్ కుమార్,ఖమ్మం మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్,ఖమ్మం చిల్లీస్ ట్రేడర్స్ ప్రెసిడెంట్,కోల్డ్ స్టోరేజ్,దిగుమతి,మిర్చి శాఖ కార్యదర్శి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలను బలపరచండి

**-సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజు...**



**పాలేరు ఆర్సీ.07జనవరి) తరంగాలు).** కష్టజీవుల శ్రమను దోచుకుంటున్న దోపిడిదారుల పై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ.. శ్రమజీవుల తరఫున నిత్యం ప్రజా ఉద్యమాలు నిర్మిస్తున్న సిపిఎం ను ఆదరించి, ప్రజా ఉద్యమాలను బలపరచాలని సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ (రాజు) పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఫండ్ క్యాంపియన్ లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ...తెలంగాణ సాయుధ రైతంగ పోరాట త్యాగాల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని కొనసాగుతున్న శ్రమజీవుల పార్టీ సిపిఎం ప్రైవేటీకరణ ముసుగులో మూడు దశాబ్దాలుగా దేశ సంపదను కార్పోరేట్ దోపిడీ గద్దలకు దోచిపెడుతున్న కేంద్ర పాలకులపై రాజీలేని పోరాటాలు 17 సార్వత్రిక సమ్మెలు నిర్వహించిన చరిత్ర సిపిఎం పార్టీ కే సొంతం.అలానే నిత్యవసర ధరలు తగ్గించాలని ,పేద మధ్యతరగతి ప్రజల పై పన్నుల భారం తగ్గించి. సంపన్నుల నుండి వసూలు చేయాలని, పోరాడుతుందని ,మతం పేరుతో మంటలు, కులం పేరుతో కుంపట్లు ,ప్రాంతాల పేరుతోవివాదాలు, దేవుడు పేరుతో రాజకీయాలు, ఎన్నికల బాండ్ల పేరుతో అంతులేని అవినీతి అక్రములపై, రాజులేని పోరాటాల నిర్వహిస్తున్నా పార్టీ సిపిఎం అన్నారు. గత పాలకుల విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహించి, పోడు రైతులకు హక్కుపత్రాలు సాధించామని, ధాన్యం కొనుగోలు కోసం, గిట్టుబాటు ధర కోసం, పంట నష్టపరిహారం, రైతు రుణమాఫీ కోసం, కౌలు రైతుల సమస్యలపై ఎన్నో ఉద్యమాలు, నిర్వహించామని. నేడు అధికార పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు కోసం నిరంతరం పోరాడుతున్నామని, ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాడుతూనే ఉంటామని తెలియజేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమం కోసం, ప్రజల చైతన్య పరచడం కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని, జిల్లాలో నిరుపేదలకు 6 కేంద్రాలలో ప్రతినెల వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, అలాగే పేద విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ, స్టడీ మెటీరియల్ అందిస్తున్నామని, ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మాకు మీరు ఇచ్చే ప్రతి రూపాయి ప్రజా పోరాటాలకు, ప్రజా సేవలకు వినియోగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు శీలం గురుమూర్తి, కర్ణబాబు, గన్యా నాయక్, మండల కమిటీ సభ్యులు వెంగళరావు పాల్గొన్నారు..

# డబుల్ బెడ్ రూమ్ సముదాయాలలో మౌలిక వసతులను త్వరలోనే పూర్తిచేస్తాం

**-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ తరంగాలు).** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద దుండిగల్ మున్సిపాలిటీ కి చెందిన "దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయ" లబ్ధిదారులు కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల వద్ద విద్యుత్ సౌకర్యంతో మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద ఇప్పటికే అనేక ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనతోపాటు బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేశామని, త్వరలోనే దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద కూడా మౌలిక వసతులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, గోపాల్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు శ్రీనివాస్ గౌడ్, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన దొడ్ల వెంకటేష్ గౌడ్





**శేరిలింగంపల్లి తరంగాలు).** ఆల్విన్ కాలనీ 124డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని కేటీఆర్ కాలనీలో తెలంగాణ ప్రభుతం అదేశాలమేరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించేందుకు నిర్వహిస్తున్న సర్వేను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మునిసిపల్ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులు వారి ఇళ్ల వద్దకు వెళ్లి సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సర్వే కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ లో లబ్ధిదారుల వివరాలు పొందుపరచడం జరుగుతుందని అన్నారు. సొంత స్థలం ఉండి లేదా రేకుల ఇల్లు ఉన్న లబ్ధిదారులను ఎంపికచేసి వారు స్లాబు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరపునుండి ఐదు లక్షల రూపాయల ఆర్థికసాయం అందించడం జరుగుతుంది అన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, జిల్లా గణేష్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, వెంకటేష్, షకీల్ మున్నా, నరసింహులు, గౌస్, యాకుబ్, అలీ, ఇస్మాయిల్, నాయక్, సి.ఓ ముస్తఫా, సౌందర్య, కృష్ణవేణి, వనజ, మున్నీ, లలిత, రషీద, వరలక్ష్మి, అరుణ కుమారి, మంజుల, శైలజ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# అప్లై చేసుకున్న వాళ్లందరికీ కూడా ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే విధంగా చేయాలి





**శేర్లింగంపల్లి తరంగాలు).** వివేకానందనగర్ డివిజన్ లోని రిక్షా పుల్లర్స్ కాలనీ రామకృష్ణ నగర్ లలో వివిధ విభాగాలకు చెందిన అధికారులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పాదయాత్ర చేసి ఇందిరమ్మ ఇండ్లు సర్వే, శానిటేషన్, శివరేజ్, ఎలక్ట్రికల్ పలు సమస్యలను తెలుసుకున్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజా పాలన లో ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అప్లై చేసుకున్న వారి పేర్లు ఇప్పుడు సర్వే చేసే డేటాలో చాలావరకు లేవని అన్నారు. అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అప్లై చేసుకున్న వాళ్లందరికీ కూడా ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే విధంగా చేయాలని, వాటర్ వాల్ దగ్గర లీకేజ్ అవుతుందని వీలైనంత తొందరగా మరమ్మత్తులు చేయించాలని, సింగల్ ఫేస్ లైన్లో కొన్ని వీధులలో లేవని అక్కడ త్రీఫేస్ లైన్లు మార్చాలని, అధికారులకి సూచించడం జరిగింది.

# పభుత్వ పాఠశాల విద్యార్థులను అభినందించిన సిపి




**తరంగాలు.** మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం చేపట్టిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు. మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం సంగెం జిల్లా పరిషత్తు హై స్కూల్ విద్యార్థులు డ్రాయింగ్ టీచర్ ఈశ్వర్ సహకారంతో సే నో టూ డ్రగ్స్ అనే నినాదం తో పనికి రాని కాగితాలతో రూపొందించిన ప్రచార సామాగ్రిని పోలీస్ కమిషనర్ సీపీ కార్యాలయంలో పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చిన్నారులు ప్రయత్నం అభినందనీయమని, పాఠశాల స్థాయి నుండి మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.






తరంగాలు
Tharangalu Daily News Paper






# గేమ్ ఛేంజర్ నుంచి మరో సాంగ్ రిలీజ్

మెగా హీరో రామ్ చరణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ గేమ్ ఛేంజర్ మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ సినిమా వస్తుండటంతో ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. దిగ్గజ దర్శకుడు శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌తో పాటు పాటలను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకున్నాయి. అయితే తాజాగా ఈ మూవీ నుంచి మెలోడి సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. ”అలికి పూసిన అరుగు మీద కలికి సుందరినై కూసుంటే పలకరించవేంది ఓ దొర. చిలక ముక్కు చిన్ని నా దొరా”. అంటూ ఈ మెలోడి ఉండగా.. రామ్ చరణ్ అంజలిపై ఈ పాటను చిత్రీకరించినట్లు తెలుస్తుంది. ఈ పాటకు కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించగా.. థమన్, ఎస్ రోషిని జేకెవీ కలిసి పాడారు. థమన్ సంగీతం అందించాడు. ఇప్పటికే జరగండి.. జరగండి, ధోప్, రా మచ్చా సాంగ్‌లతో దూసుకుపోతున్న ఈ చిత్రంకి మెలోడి జత కావడంతో సూపర్ హిట్ కాయం అంటున్నారు అభిమానులు

# ఈఫిల్ టవర్ ముందు అడివిశేష్

టాలీవుడ్ యాక్టర్ అడివిశేష్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్ ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోతుంది టైటిల్ రోల్ పోషించిన గూఢచారి. ఈ ఫ్రాంచైజీలో జీ2 కూడా వస్తుందని తెలిసిందే. మేజర్ చిత్రానికి ఎడిటర్‌గా పనిచేసిన వినయ్ కుమార్ సిరిగినీడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. కాగా గన్స్ యాక్షన్ మూడ్‌లోకి దిగితే.. అంటూ ఇప్పటికే సినిమాపై సూపర్ క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. తాజాగా ఈ చిత్ర టీంలోకి బేబిజాన్ నటి వామికా గబ్బి వచ్చేసింది. మిషన్‌లో భాగంగా సూట్‌లో ఉన్న అడివిశేష్, వామికా ఈఫిల్ టవర్ ముందు కనిపిస్తుండటం తాజా లుక్‌లో చూడొచ్చు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన జీ2 ఫస్ట్ లుక్ పోస్టర్‌తోపాటు ప్రీ వెర్షన్ అనౌన్స్ మెంట్ వీడియో సినిమాపై అంచనాలు పెంచుతోంది. అడివి శేష్‌ను సీక్వెల్‌లో స్టైలిష్ యాక్షన్ అవతార్‌లో చూపిపించబోతున్నట్టు ప్రీ వెర్షన్ అనౌన్స్ మెంట్ వీడియోతో హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు. జీ2 తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ విడుదల కానుంది.



# బాలీవుడ్ డెబ్యూపై కీర్తి కామెంట్..

## ఆ బ్యూటీకి థ్యాంక్స్..

బాలీవుడ్ డెబ్యూ విషయంలో కీర్తి సురేష్ మాత్రం చాలా ఎగ్జైటింగ్‌గా ఉన్నారు. నార్త్‌లో తొలి సినిమాను ప్రస్టీజియస్‌గా తీసుకున్న ఈ బ్యూటీ, ఆ సినిమా ప్రమోషన్స్‌లోనూ కీ రోల్ ప్లే చేశారు. పెళ్లి తరువాత వారం రోజులు కూడా బ్రేక్ తీసుకోకుండా పసుపు తాడుతోనే ప్రమోషన్స్‌లో కనిపించారు. దీంతో కీర్తి డెడికేషన్‌కు బాలీవుడ్ జనాలు ఫిదా అయ్యారు. పెర్ఫామెన్స్ విషయంలోనూ బాలీవుడ్ కోసం తన కంఫర్ట్ జోన్‌ను దాటి నటించారు కీర్తి సురేష్. సౌత్‌లో ఎక్కువగా ట్రెడిషనల్ రోల్స్‌లోనే కనిపించిన కీర్తి సురేష్ నార్త్‌లో మాత్రం గ్లామర్ రోల్‌లో అదరగొట్టారు. కథ పరంగా పెద్దగా బోల్డ్ సీన్స్ లేకపోయినా... సాంగ్స్‌లో అదిరిపోయే రేంజ్‌లో గ్లామర్ షో చేశారు కీర్తి. ఆ తరువాత ప్రమోషన్ ఈవెంట్స్‌లోనూ అల్ట్రా గ్లామర్స్ లుక్స్‌లో అదరగొట్టారు. రీసెంట్ ఇంటర్వ్యూలో తన బాలీవుడ్ డెబ్యూ గురించి మాట్లాడిన కీర్తి సురేష్, తనకు నార్త్?లో ఛాన్స్ రావడానికి రీజన్ ఎవరో రివీల్ చేశారు.బాలీవుడ్‌లో తెరి రీమేక్ ప్రపోజల్ వచ్చినప్పుడు ఆ సినిమాలో నటించిన సమంత హిందీ వర్షన్‌కు కీర్తీ సురేష్ పేరును సజెస్ట్ చేశారట. ఈ విషయాన్ని స్వయంగా రివీల్ చేసిన కీర్తి సురేష్ సమంతకు థ్యాంక్స్ చెప్పారు.నార్త్‌లో కీర్తి చేసిన రోల్‌ను ఒరిజినల్ లో సమంత ప్లే చేశారు. సామ్ చేసిన క్యారెక్టర్ తనకు ఎంతో ఇష్టమన్న కీర్తి సురేష్, రీమేక్ ప్రపోజల్ తన దగ్గరకు వచ్చినప్పుడు ముందు భయపడ్డానని గుర్తు చేసుకున్నారు. ఫైనల్‌గా బాలీవుడ్ లో బిగ్ ప్రాజెక్ట్‌తో అవకాశం రావటంతో ఫ్యూల్ హ్యాపీగా ఉన్నారు ఈ బ్యూటీ..



# ఆ నోటీసులు అవాస్తవం

## ప్రకటన విడుదల చేసిన చంద్రముఖి నిర్మాణ సంస్థ

లేడీ సూపర్ స్టార్ నయనతారకు చెందిన డాక్యుమెంటరీ వివాదంలో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. చంద్రముఖి నిర్మాతలు నయన్‌కు లీగల్ నోటీసులు ఇచ్చారంటూ నిన్నటి నుంచి తెగ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ‘నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్’ అనే డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా ‘చంద్రముఖి’ చిత్రంలోని కొన్ని సన్నివేశాలను వాడుకున్నందుకు నయన్ సహా ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌కు రూ.5 కోట్లు చెల్లించాలంటూ లీగల్ నోటీసులు జారీ చేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అయితే, ఈ వార్తలపై ‘చంద్రముఖి’ సినీ నిర్మాణ సంస్థ శివాజీ ప్రొడక్షన్స్ తాజాగా స్పందించింది. నయన్‌కు తాము ఎలాంటి నోటీసులూ ఇవ్వలేదని సదరు నిర్మాణ సంస్థ క్లారిటీ ఇచ్చింది. ‘నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్’ డాక్యుమెంటరీలో ‘చంద్రముఖి’ సినిమాలోని సన్నివేశాలను తమ పర్మిషన్ తీసుకొనే వినియోగించుకున్నారని స్పష్టం చేసింది. మొత్తం 17 సెకన్ల సన్నివేశాలను రౌడీ పిక్చర్స్ సంస్థ వాడుకోవచ్చని, దీనిపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఈ మేరకు గతేడాది నవంబర్‌లో జారీ చేసిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్‌ను మీడియాకు విడుదల చేసింది. ఈ ఎన్‌వోసీని మనోబాల విజయబాలన్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు.

# శ్రీలీల, సాయి పల్లవి బాలీవుడ్ డెబ్యూ..

## ఏ సినిమాలతో అంటే.?





హిందీ సినిమా అంటే ఒకప్పుడున్న క్రేజ్ అయితే లేదిప్పుడు. ఎందుకంటే టాలీవుడ్ నుంచే ఇండియన్ సినిమాను రూల్ చేస్తున్నారు మన హీరోలు. హీరోయిన్లు డా అంతే. ఇప్పటికే సమంత, రష్మిక మందన్న సహా చాలా మంది హీరోయిన్లకు పాన్ ఇండియన్ ఇమేజ్ వచ్చేసింది. ఇప్పుడు శ్రీలీల, సాయి పల్లవి కూడా ఇదే ట్రై చేస్తున్నారు. శ్రీలీల ప్రస్తుతం తెలుగులో రాబిన్ హుడ్‌తో పాటు మాస్ జాతర, ఉస్తాద్ సినిమాల్లో నటిస్తున్నారు. తమిళంలో శివకార్తికేయన్ సినిమాకు సైన్ చేసారు. ఇక హిందీలో వరుణ్ ధావన్ సినిమాకు సైన్ చేసినా.. తర్వాత ఈమె ప్లేస్‌లో పూజా హెగ్డే వచ్చారు.కరణ్ జోహార్ ధర్మా ప్రొడక్షన్స్ బ్యానర్‌లో శ్రీలీల బాలీవుడ్ డెబ్యూ 2025లోనే ఉండబోతుందని తెలుస్తుంది. అయితే ఈ విషయంపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. మరి చుడాలిక సరేలే శ్రీలీల బాలీవుడ్ డెబ్యూ ఎలా జరగనుందో అని. సాయి పల్లవి అయితే పూర్తిగా బాలీవుడ్‌పైనే ఫోకస్ చేసారు. ప్రస్తుతం తెలుగులో నాగ చైతన్యకి జోడిగా తండేల్‌లో నటిస్తున్న ఈ బ్యూటీ.. బాలీవుడ్‌లో రామాయణ్‌లో సీతగా నటిస్తున్నారు. ఇది 2 భాగాలుగా రాబోతుంది.2026, 2027 దివాళికి ఈ రామాయణ్ మూవీ 2 పార్ట్స్ విడుదల కానున్నాయి. అలాగే అమీర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ హీరోగా డెబ్యూ కానున్న సినిమాతో 2025లోనే బాలీవుడ్‌కు పరిచయం కానున్నారు సాయి పల్లవి.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**